Barcode - 9000000003979
Title - Niganttu_Cheritramu
Subject - NULL
Author - medepalli venkataramanacharyulu
Language - TELUGU
Pages - 52
Publication Year - 1947
Creator - Fast DLI Downloader
https://github.com/cancerian0684/dli-downloader
Barcode EAN.UCC-13
9000000003979

ఆంధ్రసాహిత్యపరిషత్ప్రచురణము-3౧

# నిఘంటుచరిత్రము.



శ్రీమాన్ మేడేపల్లి వేంకటరమణాచార్యులుగారు.

(పరిషత్పత్రికనుండి పునర్ముద్రితము).

వెల రు 0—[illegible]—0.

# నిఘంటుచరిత్రము.

శ్రీమాన్ మేడేపల్లి వేంకటరమణాచార్యులుగారు, విజయనగరము.

---

సంస్కృతభాషలో మిక్కిలి ప్రాచీనమైనదియు నిప్పటికిని వాడుకలో నున్నదియు నగునిఘంటువు వైదికనిఘంటువు. దానికి యాస్కుఁ డనునొకమహర్షి యొకవ్యాఖ్యానమును రచించెను. వేదములయందుఁ బ్రయోగింపఁబడిన సకలసుబంతపదములు తిఙంతపదములు దానియందుఁ బూర్ణముగా సంగ్రహింపఁబడినవి. ప్రాయికముగా నీనిరుక్తమువంటి మఱికొన్ని గ్రంథములు పూర్వకాలమం దుండవచ్చును. కాని యవి యన్నియు నిటీవల నంతరించినవి. ఈ నిరుక్తమందుఁ గర్తృకర్మక్రియలు లేకుండ వేదశబ్దము లన్నియు గుంపులుగుంపులుగా నొకచోటఁ జేర్పఁబడినవి. ఇది యయిదధ్యాయములుగా విభజింపఁబడి యున్నది. వానిలో మొదటిమూఁడధ్యాయములలోను నామవాచకములకుఁ దిఙంతములకుఁ బర్యాయపదగుచ్ఛము లేర్పడియున్నవి. ప్రకరణసందర్భమునుబట్టి యర్థనిర్ధారణముఁ జేయఁదగిన నిష్పన్నశబ్దములపట్టికలు కలవు. పంచమాధ్యాయమందు నానావిధదేవతలనామము లున్నవి. ఈగ్రంథమును రచించినవాఁ డెవ్వఁడో యెవనికిఁ దెలియదు. యాస్కుఁ డీనిరుక్తమును వ్యాఖ్యానమును వ్రాయుకాలమునకే యీ వైదికనిఘంటువు వ్యవహారములో నున్నది. వేదాధ్యయనము నారంభించినవారు దీనిని వాచోవిధేయముగాఁ జేసికొనుటకు వల్లించుచుండిరి. అందువలన దీని కామ్నాయ మని పేరు కలిగినది. "సమామ్నాయ స్సమామ్నాతః సవ్యాఖ్యాతవ్యః। తమిమం సమామ్నాయం నిఘంటవ ఇత్యాచక్షతే (నిరు 1. 1. 1) సాక్షాత్కృతధర్మాణః ఋషయో బభూవుస్తేఽసాక్షాత్కృత ధర్మస్య ఉపదేశేన మంత్రా న్సంప్రాహు రుపదేశాయ। గ్లాయంతోఽవరే బిల్మగ్రహణాయ ఇమం గ్రంథం సమామ్నాయిషు వేదంచ వేదాంగానిచ (నిరు. 1-6-5) బిల్మం భిల్మం భాసనమితి నైరుక్తాః (పాణినిచే నిరస్తులైన యనేకవైయాకరణులను యాస్కుఁడు తనగ్రంథమందుఁ జెప్పినను పాణిని పేరెత్తకపోవుటచే యాస్కుఁడు పాణినికంటెఁ బ్రాచీనుఁడని తలంపఁబడుచున్నాఁడు. పాణిని యాస్కశబ్దనిరూపణమువిషయమై తన అష్టాధ్యాయిలో "యస్కాదిభ్యోగోత్రే" 11-4-65) అని వ్రాసియుండుటచేఁ బాణిని యాస్కుని

బడినది. ప్రతిశబ్దము వ్యుత్పన్నమా యవ్యుత్పన్నమా? ప్రతిశబ్దమునకు వ్యుత్పత్తిఁ జెప్పుట శక్య మగునా కాదా? అది యవసరమా యనవసరమా యను విచారణము, నుపసర్గ నిపాతలను గుఱించి విమర్శము వేదమంత్రముల కర్థ మున్నదా లేదా యను విచారణముఁ జేయఁబడినది.

ఇచ్చట వేదమును గుఱించి కొంచెము ప్రశంసించుట యస్థానము కాదని నాయభిప్రాయము.

వేద మనఁగా నెద్ది? దానికి విషయసంబంధప్రయోజనంబు లెవ్వి? అధికారి యెవ్వఁడు? అను ప్రశ్నముల కుత్తరము లిట్లు చెప్పఁబడుచున్నవి. లోకములో మనుజులు తమకు మేలుఁ గలిగించుకొనుటకుఁ గీడుఁ దొలఁగించుకొనుటకు నుపయోగించు నలౌకికోపాయము నేగ్రంథము బోధించునో దానికి వేద మని పేరు. ఇచట నలౌకిక మను విశేషణమువలన నిది ప్రత్యక్షానుమానములకంటె వేఱైన దని తెలియఁబడుచున్నది. అనుదిన మనుభూయమానము లగుస్రక్చందనవనితాదు లిష్టప్రాప్తిహేతువు లనియు నౌషధసేవాదిక మనిష్టనివారణహేతు వనియు నెల్లవారికిఁ దెలిసినవిషయమే. తానొకవిషయము ననుభవింపఁగాఁ దనకుఁ గలుగునానందము మఱియొకపురుషుఁ డావిషయమునే యనుభవింపఁగా వానికిఁ గూడ నట్టియానందము కలిగియుండవచ్చునని తా నూహించుకొనుట యనుమానముచే సిద్ధించుచున్నది. ఇట్లైనచో రాఁబోవుజన్మమందుఁ గలుగుసుఖదుఃఖాదులు కూడ ననుమానముచేఁ దెలియఁబడు నని పలికెద వేమో; అట్లు కాదు. ఆవిశేషములు మన కీజన్మమందుఁ దెలియవు. జ్యోతిష్టోమాదికర్మ లిష్టప్రాప్తిహేతువు లనియుఁ, గళంజభక్షణత్యాగ మనిష్టపరిహారహేతు వనియుఁ దెలుపఁబడు నీయర్థము నెంతగొప్పతార్కికుఁడైనను వేదవ్యతిరిక్తానుమానసహస్రములచే నైనఁ దెలిసికొనుటకు సమర్థుఁడు కాఁడు. కావున నట్టియలౌకికోపాయమును బోధించునదియే వేద మని వేదమునకు లక్షణముఁ జెప్పినచో సమంజసముగా నుండును.

"ప్రత్యక్షే ణానుమిత్యా వా యస్తూపాయో న బుధ్యతే
ఏతం విదంతి వేదేన తస్మాద్వేదస్య వేదతా"

(ప్రత్యక్షప్రమాణముచేఁ గాని యనుమానప్రమాణముచేఁ గాని యేయుపాయము తెలియఁబడదో యాయుపాయమును దీనిచే మనుజు లెఱుంగుచున్నారు గావున దీనికి వేద మని పేరు.) అట్టియుపాయమే వేదమునకు

విషయము. దానినిఁ దెలియఁజేయుటయే దీనికిఁ బ్రయోజనము. ఆయుపాయ మునుఁ దెలిసికొనఁగోరువాఁ డధికారి. అయ్యధికారితో నుపకార్యోపకారక భావము సంబంధము. (అధికారి యుపకరింపఁబడువాఁడు. ఉపాయ ముపకరించునది.) నా కెల్లపుడు మే లగును గాక, కీడు తొలఁగును గాక! అనియే ప్రతిమనుష్యునికి లోకములోఁ గోరిక పొడముచుండుట వలన ద్విజులే గాక ద్విజేతరు లగుస్త్రీశూద్రాదులందఱుఁ గూడ వేదమం దధికారము కలవారు కావలసివచ్చును. కాని స్త్రీశూద్రులకుఁ బూర్వోక్త మగులౌకికోపాయము నుఁ దెలిసికొనుట కభిలాష యున్నను హేత్వంతరముచే వారికి వేదమం దధికారము నిషేధింపఁబడినది. ఉపనయన మైనవానికే వేదాధికారము కల దని చెప్పెడుశాస్త్ర ముపనయనార్హత లేనిస్త్రీశూద్రులకు వేదాధ్యయన మని ష్టావహ మని బోధించుచున్నది. అట్లైనయెడ నిష్టప్రాపకము ననిష్టనిరాసకము నగు నయ్యలౌకికోపాయము స్త్రీశూద్ర లెఱుంగుట యెట్లు? దానిమూలముగా వారు తరించుట యెట్లు సంభవించు నని యడిగినచోఁ బురాణాదులనుఁ జదువుకొని వారు తరించెదరు. కావుననే "స్త్రీ శూద్ర ద్విజబంధూనాం త్రయీ నశ్రుతిగోచరా ఇతి భారత మాఖ్యానం మునినా కృపయా కృతం" (స్త్రీలు, శూద్రులు, బ్రాహ్మణాధములు, వేదమును వినఁగూడదు. కావున వారియందు దయగలవాఁడై శ్రీ వేదవ్యాసమహర్షి భారతాఖ్యానమును రచించెను.) కాఁబట్టి యుపనయనాధికారము గలత్రైవర్ణికులకే (బ్రాహ్మణక్షత్రియవైశ్యులకే) వేదమం దధికారము, అలౌకికోపాయమును బోధించునది గావున వేదముయొక్క ప్రామాణ్యము స్వతస్సిద్ధము. పౌరుషేయవాక్యము బోధక మైనను బురుషునియం దుండు భ్రమ విప్రలంభాదిదోషములవలనఁ బ్రవర్తించునని యూహింపఁబడియుండుటచే నాదోషములను నివారించుట కది మూల ప్రమాణసాపేక్షమై యుండును. వేద మట్లు కాదు, అది నిత్యము గావునఁ గర్తృదోషశంక దానియం దుదయింపదు. పూర్వమీమాంసాసూత్రకర్త యగుజైమిని యీయంశము నిట్లు చెప్పెను. "ఔత్పత్తికస్తు శబ్దస్యార్థేన సంబంధస్తస్యజ్ఞాన ముపదేశః। అవ్యతిరేకశ్చార్థే౽నుపలబ్ధే తత్ప్రమాణం బాదరాయణస్యా నపేక్షత్వాత్ (1 అ- 1 పా- 5 సూ) కాని ఋచస్సామాని జజ్ఞిరే ఛన్దాగ్ంసి జజ్ఞిరే తస్మాత్ యజు స్తస్మా దజాయత" పు-సూ. అనియును, అస్య మహతో భూతస్య నిశ్వసితం యదృగ్వేదో యజుర్వేద స్సామవేదః"

అనియు శ్రుతులే యీవేద మీశ్వరునివలన నుత్పన్నమైన దని చెప్పుచుండుట వలన నిదియుఁ గాళిదాసాదికృతకావ్యములవలెనే పౌరుషేయమే. అందుచే తనే బాదరాయణుఁడు "శాస్త్రయోనిత్వాత్" అనుసూత్రముచే వేద మీశ్వరకర్తృక మని నుడివెను." అని పలికెదవేమో దీనికి సమాధానమును జెప్పెద వినుము. "వాచా విరూపనిత్యయా" "అనాదినిధనా నిత్యా వా గుత్సృష్టా స్వయంభువా" ఇత్యాది శ్రుతిస్మృతులే వేదము నిత్య మని చెప్పుచున్నవి. వేదవ్యాసుఁడు దేవతాధికరణమందు "అత ఏవ చ నిత్యత్వమ్" (1. అ. 3-29 సూ) అనుసూత్రముచే వేదనిత్యత్వమును సమర్థించియున్నాఁడు. "యజ్ఞేన వాచః పదవీయ మాయన్ తా మన్వవిందన్ ఋషిషు ప్రవిష్టాం" అను మంత్రవర్ణ మిందుకుఁ బ్రమాణము. "యుగాన్తే న్తర్హితాన్వేదాన్ సేతిహాసాన్మహర్షయః। లేభిరే తపసా పూర్వ మనుజ్ఞాతా స్స్వయంభువా" అని భారతవచనము. అట్లైనచో బాదరాయణుఁడు శాస్త్రయోనిత్వాధికరణమందు వేదము పరమేశ్వరకర్తృక మనియు దేవతాధికరణమందు నిత్య మనియు నపౌరుషేయ మనియుఁ జెప్పుట పరస్పరవిరుద్ధముగాఁ గానవచ్చుచున్నదే యనఁగాఁ జెప్పుచున్నాఁడు. ఇచట నిత్యత్వము వ్యావహారిక మని యెఱుంగవలయును. సృష్టికిఁ దరువాతఁ బ్రళయమునకు ముందు వర్తించు కాలమునకు వ్యవహారకాల మని పేరు అట్టికాలమం దీవేదము పుట్టినట్లు నశించినట్లు కానరాదు. కాళిదాసాదికవివిరచితకావ్యములకువలె నీవేదమున కొక గ్రంథకర్త యున్నట్లు తెలియఁబడదు గావునఁ గాలాకాశాదు లెట్లు నిత్యములో యట్లె యీవేదముకూడ నిత్యము. ఆది సృష్టియం దీవేదముకూడఁ గాలాకాశాదులవలెఁ బరబ్రహ్మమునుండి పుట్టిన దని వేదప్రామాణ్యమువలననే తెలియవచ్చుచున్నది. కాఁబట్టి విషయభేదమువలనఁ బరస్పరవిరోధము లేదు- పరబ్రహ్మనిర్దోష మైనదగుటవలన వేదమునకు వక్తృదోషము లేదు. కావునదాని ప్రామాణ్యము స్వతస్సిద్ధము.

### వేదముయొక్క యపౌరుషేయత్వసమర్థనము.

జైమినిమీమాంసాశాస్త్రప్రథమపాదమందు వేదాపౌరుషేయత్వము నిట్లు సమర్థించుచున్నాఁడు.

"వేదాంశ్చైకే సన్నికర్షం పురుషాఖ్యాః (1-1-27) చోదనయే లక్షణముగాఁ గలయర్థము ధర్మ మని చెప్పఁబడినది. ఏలయన శబ్దమునకుఁ గలసం

బంధము పురుషకృతము కాదు." అని పలికితివేని దీనిపై నాక్షేపముఁ జెప్పెద వినుము. చోదనలు పౌరుషేయములు, కొలఁది కాలముక్రిందట నీవేదములు రచింపఁబడినవి. వేదము లనఁగాఁ జోదనాసమూహముశే కదా ? వేదములు పౌరుషేయము లైనపుడు చోదనలు కూడఁ బౌరుషేయములు కావలయును." అని కొందఱు తలంచుచున్నారు. ఏలయన; కాఠక మనియు, కాలాపక మనియు, పైప్పలాద మనియుఁ బురుషనామధేయములచేఁ గొన్ని వేదశాఖలు వ్యవహరింపఁబడుచున్నవి. ఈవేదశాఖల కాపురుషులతో సంబంధము లేనిచో నట్టివ్యవహారము సంభవింపదు. పిప్పలాదుఁడు ముద్గలుఁడు మొదలగువా రావేదభాగములను దమశిష్యులకుఁ బలుమా ఱుపదేశించుటచే నట్టిపేరులు వానికిఁ గలిగిన వని చెప్పుట యుపపన్న మని యందువా ? అది సరికాదు-విశేషణ మసాధారణ మైయుండవలయును. కర్త యొక్కఁడే, వానియొద్ద ననేకులు నేర్చుకొనియుందురు. కావున నెవ్వరికిఁ దెలియకపోయినను జోదనల కెవ్వఁడో యొకకర్త యుండఁబోలును. అందుచేఁ జోదన లక్షణముగాఁగల యర్థము ధర్మ మని చెప్పుట ప్రమాణము కాదు.

అనిత్యదర్శనాచ్చ (1-1-28)

'బబరః ప్రావాహణి రకామయత, కుసురువిందః ఔద్దాలకి రకామయత', ఇత్యాదివాక్యములలో జననమరణములు గల ఉద్దాలకపుత్రుఁడు మొదలగువారు పేర్కొనఁబడియుండుటచే వీరికంటెఁ బూర్వ మీవేదము లేనట్లు స్పష్టమగుచున్నది. అందుచే నిది యనిత్యము.

సిద్ధాంతము.

ఆఖ్యా ప్రవచనాత్ (1-1-30)

కఠుఁ డనువానిచే నీగ్రంథభాగము రచింపఁబడెను, కావున, దీనికి కాఠక మని పేరు కలిగిన దని పూర్వపక్షములోఁ జెప్పఁబడెను. అది సరిగాదు. ఈశాఖను కఠుఁడు లనన్యసాధారణ మగుప్రవచనమునుఁ జేయుచుండుటచే దీని కాపేరు కలిగినది. వైశంపాయనుఁడు సర్వశాఖల నధ్యయనముఁ జేసెననియు, కఠుఁ డొక్కయీశాఖనే యధ్యయనముఁ జేసెననియు స్మృతులలో జెప్పఁ బడియున్నవి. ఆకఠుఁ డనేకశాఖల నభ్యసించినవారిసన్నిధిలో నీయొక్క శాఖనే చిరకాలము నేర్చుకొని ప్రవచనము చేసియుండుటచే దీనికిట్టివిశేషణముకలుగుట యుపపన్నమే.

పరంతు శ్రుతిసామాన్యమాత్రమ్ (1-1-31)

ప్రవాహణి యనుదానికి సమాధానము చెప్పఁబడుచున్నది. ప్రవాహణుఁ డనునొకపురుషుఁ డున్నయెడల వానియపత్యము ప్రావాహణి యని సిద్ధించును. ఆపేరుగల పురుషుఁడే లేఁడు. "ప్ర" అనుదానికిఁ బ్రకర్ష మనియర్థము. "వహ్" ధాతువునకు "పొందించుట" అనియర్థము. హెచ్చుగా మోయువాఁడని దీనిసముదాయార్థము. ఇకారము "మారుతి, రావణి"ఇత్యాద్యపత్యార్థమందు సిద్ధించిన ట్లిచటఁ గ్రియకుఁ గర్త్రర్థమందు సిద్ధించినది. కావున నెవఁడు విస్తారముగా మోయువాఁడో వాఁడు ప్రావాహణి యనంబడును. బబర యనునది యనుకరణశబ్దము. అందువలన నెద్ది నిత్య మగు నర్థమో దానినే యీబబరప్రవాహణిశబ్దములు తెలుపుచున్నవి.

కృతేవా వినియోగస్యాత్కర్మణ స్సంబంధాత్ (1-1-32)

ఈవేదము వెఱ్ఱివానిమాటవంటిది కాదని మన మెట్లు తలంపఁగలము, ఏమనఁగా—"వనస్పతయ స్సత్రమాసత" (వృక్షములు సత్రయాగము నొనర్చెను ) "సర్పాస్సత్రమాసత"(సర్పములు సత్రయాగమును జేసెను.) "జరద్గవో గాయతి మత్తకాని" (ముసలియెద్దు పాటలు పాడుచున్నది) ఇది యంతయు ననుపపన్నముగా నున్నట్లు తోఁచుచున్నది. అను పూర్వపక్షము రాఁగా సమాధానము. ఇది యనుపపన్న మైనయెడల "అగ్నిహోత్రం జుహుయాత్స్వర్గకామః" అనువాక్యములు కూడ ననుపపన్నములు కావలసివచ్చును. "వనస్పతయ స్సత్ర మాసత" ఇత్యాదివాక్యము లనుపపన్నములు కావు. ఇవి సత్రయాగమును స్తుతించువాక్యములు. అచేతనము లగువృక్షములే సత్రయాగ మొనరించినపుడు విద్వాంసు లగు బ్రాహ్మణులు దీని ననుష్ఠింపవలయు నని చెప్పెడిదేమి? ఇట్లు వేదభాష్యకర్త యగు విద్యారణ్యుఁడు ఋగ్వేదభాష్యోపోద్ఘాతమం దీవేదమునుగుఱించి నానావిధపూర్వపక్షములనుజేసి వానికి విపులముగా సమాధానములను జెప్పెను. వాని నన్నిఁటి నిచట వ్రాసినచో గ్రంథవిస్తర మగు నని విరమించితిని.

## నిఘంటుశబ్దవ్యుత్పత్తి.

"తే నిగన్తవ ఏవ సన్తో నిగమనా న్నిఘణ్టవ ఉచ్యన్త ఇత్యౌపమన్యవః"

ఉదాహృతా స్సమామ్నాతా నిర్వచనప్రసఙ్గతో నిరుచ్యన్తే । య ఏతే సమామ్నాతా గవ దయ స్సఏతే మన్త్రార్థ నిగమయితృత్వా న్నిగన్తవ

స్సన్తో నిగమనా ద్ధేతో ర్నిఘణ్టవ ఉచ్యంత ఇ త్యౌపమన్యవః । ఇ త్యేవ మర్థ నిగమయితృత్వా న్నిగన్తవ ఏతే సమ్పన్నాః సంతో౽తిపరోక్షవృత్తినా శబ్దేన గకారస్థానే ఘకారం కృత్వా తకారస్థానే చ టకారం కృత్వా వర్ణ వ్యాపత్త్యాదిలక్షణమ్ అథాప్యాది విపర్యయ ఇ త్యేవ మాది తదేతత్పరోక్షాతి పరోక్షవృత్తిషు యథాసంభవం ద్రష్టవ్యమ్ । త్రివిధాహి శబ్దవ్యవస్థా । ప్రత్యక్షవృత్తయః పరోక్షవృత్తయః అతిపరోక్షవృత్తయశ్చ । తత్రోక్తక్రియాః ప్రత్యక్షవృత్తయః । అంతర్లీనక్రియాః పరోక్షవృత్తయః । అతిపరోక్షవృత్తిషు శబ్దేషు నిర్వచనాభ్యుపాయః తస్మా త్పరోక్షవృత్తితా మాపాద్య ప్రత్యక్షవృత్తినా శబ్దేన నిర్వక్తవ్యాః । తద్యథా నిఘంటవ ఇ త్యతిపరోక్షవృత్తిః । నిగంతవ ఇతి పరోక్షవృత్తిః । నిగమయితార ఇతి ప్రత్యక్షవృత్తిః । యస్మాన్నిగమయితార ఏతే నిగంతవ ఇతి నిఘంటవ ఇ త్యుచ్యంతే। ఉక్తంచ । వర్ణాగమో వర్ణవిపర్యయశ్చ ద్వౌచాపరౌ వర్ణవికారనాశౌ । ధాతోస్తదర్థాతిశయేన యోగ స్తదుచ్యతే పంచవిధం నిరుక్తమ్ ।" వక్ష్యతి చా య మపి వర్ణ విపర్యయ వర్ణ వ్యాపత్తిలక్షణమ్ తఏతే నిగంతవః సంతో నిఘంటవ ఉచ్యన్తే ఇ త్యేవ మతిపరోక్షవృత్తయో నిర్వక్తవ్యాః । ప్రాయేణ చోణాదిషు పరోక్షవృత్తయ శ్శబ్దా శ్చింత్యంతే । తత్ర తేషాం లక్షణ ముపేక్షితవ్యమ్ । యేషా మపి లక్షణం నాస్తి । తేషా మపి తత్ర కల్ప్యమ్ । అపరిసమాప్తా హ్యుణాదయ ఇతి లక్షణవిదః ప్రతిజానతే । సర్వథా పి లక్షణాసంభవే పృషోదరాది పాఠసిద్ధిరేవ ద్రష్టవ్యా । తత్రహి యథాధ్యయనమేవ శబ్దా స్సాధీయసో భవంతి । అభివ్యాహారానభిజ్ఞాతా యేతి హి లక్షణవిదో మన్యంతే । ఇత్యౌపమన్యవ ఆచార్యో మన్యతే ఇతి వాక్య శేషః । ఉపరతమన్యు రుపమన్యుః । తస్యాపత్య మౌపమన్యవః । కీర్తిప్రథనార్థ మౌపమన్యవగ్రహణం ।

అపి వాహననాదేవ స్యు స్సమాహితా భవంతి। అపి చైవం యథోక్తం । అపిచైవ మన్యథా నిఘంటవ స్స్యుః । కథమితి । ఆహననాదేవ । ననిగమనా దిత్యభిప్రాయః । విద్యమాన మపి నిగమన మవివక్షిత మేతస్మిన్పక్షే । అనేక క్రియాయోగేపి హ్యతికాంశ్చిదేవక్రియా మంగీకృత్య నామధేయప్రతిలంభో భవతి । కిమేతే ష్వాహతమితి । ఉచ్యతే । సమాహతా భవంతి । సమః స్థానే నీ త్యేవ నియుక్తః । దర్శయిష్యతి చా య ముపసర్గవ్యత్యయం నిరి త్యేవ సమి త్యేతస్య ఇతి । అజ్ అవిద్యమాన ఏ వాఖ్యాప్యతో మర్యాదార్థప్రకాశ

నాయ హంతేః పాఠార్థే వర్తమానస్యానేకార్థత్వా ద్ధాతూనాం వర్ణవ్యాపత్త్యా ఆనుశబ్దవత్ హకారస్థానే ఘకారః. అథ కోఽర్థ ఏతస్మిన్ పంచాధ్యాయీ సంగ్రహే మర్యాదయా పఠితా హ్యేతే భవంతి తస్మా త్సమాహతా స్సమాహృతాస్తవ ఏతే సంత ఉపసర్గవ్యత్యయోపసర్గాధ్యాహారవర్ణవ్యాపత్తిభిర్నిఘంటవ ఇత్యుచ్యంతే. ప్రసిద్ధస్య పాఠార్థే హంతేః ప్రయోగః। ఏవం హి వక్తారో భవంతి బ్రాహ్మణే ఇహ మాహాతమ్। సూత్రే ఇద మాహత మితి అర్థప్రాధాన్యా దనిర్వచనవశేన శబ్దపరిణామో యం ప్రదర్శితః

యద్వా సమాహృతా భవంతి పూర్వపదే నోపసర్గవ్యత్యయ ఉపసర్గాధ్యాహారోఽత్రాపి. ధాతుస్తు హరతి రత్ర యత్ యస్మా దిత్యర్థః. యస్మాద్వా ఏతే సమాహృతా భవంతి ఛందోభ్యః తస్మా త్సమాహరణక్రియాయోగా సమాహర్తవ ఏతే సమాహృతా స్సంతః పూర్వపదే వోపసర్గవ్యత్యయాదిక్రమేణ నిఘంటవ ఇత్యుచ్యంతే। ఏతస్మిన్నపి నిగమసమాహనక్రియే నిఘంటుషు విద్యమానే అర్థవివక్షితేకృత్వా సమాహరణక్రియాయోగహేతుకో నామధేయప్రతిలంభ ఉక్తః। ఏవమేష నిఘంటుశబ్దో గమే ర్ద్వ్యకోపసర్గాత్ హంతి హరతిభ్యాం వా న్యుపసర్గాభ్యాం నిరుక్తః'' (నిరుక్తను. ప్ర. అ. 1 ఖం).

## — వేదనిఘంటువ్యాఖ్యాతలు. —

యాస్కునివ్యాఖ్యాన మతిసంగ్రహముగా నున్నదని తలంచి 12-13 శతాబ్దములమధ్యను జీవించినవాఁడు దక్షిణదేశమందున్న శ్రీరంగముగు శ్రీశాఖానగరమందు నివసించువాఁడు నగు యజ్ఞేశ్వరుని కుమారుఁడు దేవరాజయజ్వ యీ వేదనిఘంటువునకు ఋజ్వర్థ యను నొక వ్యాఖ్యను విపులముగా వ్రాసెను. వ్యాఖ్యానారంభమందు తనతండ్రి నిట్లు ప్రశంసించుచున్నాఁడు. "ఆచార్యం శాబ్దికానా మృచి యజుషి చ యద్దృష్టతుల్యప్రభావం। వందే నైరుక్తవృత్తిక్రమ ముకనిషద్వల్లరీణా ముపఘ్నం। అథ స్తారం క్రతూనా మవని సుఖకరప్రక్రియానుక్రియాప్తై। తాతం యజ్ఞేశ్వరాఖ్యం ప్రతిహతతమసం జ్ఞానభాస్వన్మయూఖైః." యజ్వా రంగేశపురీపర్యస్తగ్రామవాస్తవ్యః విరచయతి దేవరాజో నైఘంటుకకాండనిర్వచనమ్.

ఈదేవరాజయజ్వ 1018-1060 సంవత్సరములలో నున్నభోజరాజు గ్రంథములనుండి 12 వ శతాబ్దప్రారంభమందున్న క్షీరస్వామివ్రాసిన అమరవ్యాఖ్యానమునుండి శ్లోకముల నెత్తి తనగ్రంథమం దుదాహరించెను. ఇతఁడు సాయణ

మాధవుఁడు వ్రాసిన వేద వ్యాఖ్యానమును గాని దుర్గాచార్యుఁడు నిరుక్తమునకు వ్రాసినవ్యాఖ్యానమును గాని చూచియున్నట్లు కానరాదు. ఈనిరుక్తములో ననేక గ్రంథకర్తలను బేర్కొనియున్నాఁడు. "స్కందస్వామి కృతాం నిరుక్తిటీకాం స్కందస్వామిభవత్స్వామి రామదేవ శ్రీనివాసమాధవదేవ ఉవ్వటభట్ట భాస్కరమిశ్ర భరతస్వామ్యాది విరచితాని వేదభాష్యాణి పాణినీయం వ్యాకరణం వశేషత స్తద్వృత్తిః క్షీరస్వామ్యనంతాచార్యకృతాం నిఘంటువ్యాఖ్యాం భోజరాజీయం వ్యాకరణం కమలనయనీయమఖిలపదసంస్కారాం శ్చ నిరీక్ష్య క్రియతే. (నిరు. 3-1-14)

దుర్గాచార్యుఁడు నిరుక్తమున కెపుడు వ్యాఖ్యానము వ్రాసెనో తెలియదు. గ్రంథాంతగద్యమందు "ఇతి శ్రీజంబూమార్గాశ్రమవాసిన ఆచార్య భగవద్దుర్గస్య కృతౌ ఏకాదశోధ్యాయ స్సమాప్తః" అని యున్నది. ప్రాయికముగా నితఁడు దేవరాజునకు శాయణాచార్యునకు మధ్యకాలమందున్నవాఁడు కావచ్చును. ఈనిరుక్తమునకు స్కందస్వామి యొకవ్యాఖ్యానమును, ఉగ్రుఁడనువాఁ డొకవ్యాఖ్యానమును వ్రాసి రని దేవరాజు చెప్పుచున్నాఁడు.

అమరునికంటె ముందున్న నిఘంటుకర్తలు:-సర్వానందుఁడు అమరము ప్రథమకాండ ప్రథమవర్గమును వ్యాఖ్యానము చేయుచు నిట్లు వ్రాసెను. "అమరుఁడు వ్యాళివరరుచులు రచించిన కోశములఁ జూచి తననామలింగానుశాసనమును వ్రాసెను. త్రికాండశేషము ఉత్పలినీనిఘంటువు, పర్యాయపదములనే ప్రతిపాదించుచున్నది. వ్యాళివరరుచికోశములు మఱికొన్నినిఘంటువులు శబ్దములలింగములనుగూడఁ దెలుపుచున్నవి. (అన్యతంత్రాణి వ్యాళివరరుచిప్రభృతీనాం తంత్రాణి సమాహృత్య ఏకీకృత్య అతఏవ సమ్పూర్ణ మిదమ్. యత త్రికాండోత్పలిన్యాదీని నామమాత్రతంత్రాణి- వ్యాళివరరుచ్యాదిప్రణీతాని తు లింగమాత్రతంత్రాణి (సర్వానంద పే-2-1-15)" రత్నకోశము మొదలగు నిఘంటువులవలె నమరసింహుఁడు కూడ లింగములనుబట్టి యేల రచింపలేదని సర్వానందుఁ డమరసింహుని 1-1-4 శ్లోకమునకు వ్రాసినవ్యాఖ్యానములో నిట్లడుగుచున్నాఁడు. (ననురత్నకోశాదివత్ స్త్రీపుంనపుంసకకాండవిధానేనైవ వచనముచితమ్) క్షీరస్వామి అమరద్వితీయకాండములో 95 వ శ్లోకమునకు వ్యాఖ్యానము వ్రాయుచు "బృహతీ తు నిదిగ్ధికా" అను భాగురిపాఠమును జూచి గ్రంథకర్త భ్రాంతినొందె ననియు, "ఏతచ్ఛ ద్రవ్యం శర మితి" భాగురి

పాతే నరమితి బుద్ధ్వా మాలాకృద్భ్రాన్తః। కేచిన్నస్త్రైస్తు వాశితా ఇత్యయమపి మాలాపాతేన విప్రలబ్ధః" అనియు వ్రాసెను. అమరము 2-4-5 శ్లోక వ్యాఖ్యానములో ఖదిరశబ్దపర్యాయ మగు బాలతనయా శబ్దమునకు ధన్వంతరి బాలపుత్త్రయని యపపాఠమును గల్పించె నని వ్రాసెను. సర్వానందక్షీరస్వాముల యభిప్రాయములనుబట్టి చూడఁగా వ్యాడి వరరుచి మాలాకారుఁడు భాగురి ధన్వంతరి మొదలగు గ్రంథకర్తలు, ఉత్పలిని రత్నకోశము మొదలగు నిఘంటువులు నమరసింహునికంటె ముందని తోఁచుచున్నయది. పురుషోత్తమదేవుఁడు, మహేశ్వరుఁడు, హేమచంద్రుఁడు తమగ్రంథములయందుఁ బేర్కొన్న కాత్యయనుఁడు వాచస్పతి కూడ నమరసింహునికంటె ముందున్నారు.

పురుషోత్తమదేవునిహారావళిలో శబ్దార్ణవము వాచస్పతివిరచిత మనియు, ఉత్పలిని వ్యాడిప్రణీత మనియు సంసారావర్తము విక్రమాదిత్యప్రణీత మనియుఁ జెప్పఁబడినది. "శబ్దార్ణవ ఉత్పలినీ సంసారావర్త ఇత్యపి కోశా వాచస్పతివ్యాడివిక్రమాదిత్యనిర్మితాః" రాయముకుటుఁ డమరసింహుని 1-1-22 శ్లోకమునకు టీకచేసి శబ్దార్ణవములోనుండి యొకశ్లోకము నుదాహరించుచున్నాఁడు. దానిని రామనాథుఁడు త్రికాండవివేకమునందు వాచస్పతికోశములోనిదని చెప్పెను. "విశ్వంభరః కైటభజి ద్విధుశ్శ్రీవత్సలాంఛనః (అమర 1-1-23) "శార్ఙ్గీ వత్సదైత్యారి విష్వక్సేనజనార్దనాః" (వాచ-కో) అమరచంద్రుఁడు తనకావ్యకల్పలతాపరిమళమునందు "వ్యాడికృతోత్పలినీముఖ్యాన్" అని రెండుసారులుదాహరించియున్నాఁడు. వీనిలో నుత్పలిని నామమాత్రావశిష్టము. వ్యాడి వ్రాసిన కోశము లింగమాత్రతంత్రము. దీనినిఁ బట్టి విమర్శింపఁగా నీరెండును భిన్నకర్తృకము లని కొందఱు తలఁచుచున్నారు, కాని, యది నిజము కాదు. అమరవ్యాఖ్యాత యగు సర్వానందుఁ డీరెంటిని రచించినవాఁడు వ్యాడియే యనియు నీవిషయము వామనహర్షవర్ధనుల నిఘంటువులవలన స్పష్ట మగుచున్న దనియుఁ జెప్పెను. "చాషః కికీదివి స్స్మృతః" ఇతి వ్యాడినా దీర్ఘ ఉక్తః. కికిదీవి స్స్వర ఉక్త ఇత్యన్యే. కికీతి దీవ్యతి వాశతే ఇతికికీదివిః.

వ్యాడి:—వ్యాడి వ్రాసిన కోశముకూడ నమరసింహునికోశమువలెఁ బర్యాయపదములతోను నానార్థవర్గముతోను గూడియున్నది. "పృగో బిందుః పృషచ్చైవపృషత శ్చప్రకీర్తితః। ఆకరస్తు ఖనిః ఖానిః। పశ్చాద్దంఘ్రి శ్చరణోఽస్త్రీ జిహ్వాస్వాదనినాదేషు రసనం కటిమండనే"

అభిధానచింతామణికి హేమచంద్రుఁడు వ్రాసిన వ్యాఖ్యానము విపులముగా నుండుటయేగాక యితరవృత్తాంతములుకూడ నున్నవి. ఋతువులనుబట్టి సూర్యకిరణజాలము హెచ్చుట తగ్గుట చంద్రునిరథాశ్వములనామములు, గణములు, అప్సరఃస్థలజన్మము, బౌద్ధమతపరిభాషలు మొదలగునవి ప్రతిపాదింపఁబడినవి. వ్యాడి తాను బౌద్ధమతస్థుఁడు కాకపోయినను బౌద్ధమతసిద్ధాంతమును బాగుగా నెఱింగినవానివలె నగుపడుచున్నాఁడు. అతఁడు వ్యుత్పత్తిప్రదర్శన పూర్వకముగా శబ్దార్థములను దెలుపును. "చండతాలం (చండాలః) మృషా యస్యేత్యర్థ శ్చ్యుత్పత్తిదాంబుతః। అర్థా న్నిఘంటయ త్యస్మా న్నిఘంటుః పరికీర్తితః"

పురుషోత్తమదేవుఁడు తాను వ్రాసిన త్రికాండశేషములో "కాత్య కాత్యాయనవరరుచులు" అనుపేర్లొక్కనికే యని చెప్పినాఁడు. కాని పూర్ణకోశమును వ్రాసిన కాత్యుఁడు 'లింగవిశేషవిధి" అనులింగానుశాసనమును వ్రాసినవరరుచికంటె వేఱైనవాఁడు. ఏలయనఁగా, హర్షవర్ధనుఁడు, సర్వానందుఁడు, వామనుఁడు మొదలగు ప్రాచీననిఘంటుకర్తలు లింగవిశేషవిధి యను గ్రంథము వరరుచివ్రాసినదని తమగ్రంథములయందు వ్రాసిరి. క్షీరస్వామి హేమచంద్రులు కాత్యునికోశమునుండి "ప్రచ్ఛన్నమన్తర్ద్వారం స్యాత్ పక్షద్వారం తదుచ్యతే" అపి స్త్రీపక్షిణీ స్యాత్" ఇత్యాదిశ్లోకముల నుదాహరించిరి.

కాత్యునికోశమందుఁ గూడఁ బర్యాయపదములు నానార్థపదములును గలవు. అతఁడమరునివలె నూరక పర్యాయపదముల నొకచోటఁ బెట్టఁడు. ప్రతిశబ్దముయొక్క యర్థమును స్వశబ్దములచే వివరించును. ఎట్లనఁగా:—"క్షుద్రచ్ఛిద్రసమోపేతం చాలనం తితఉః పుమాన్। ప్రధానా వ్యసనా-యేషు సంఖ్యాయాం నైక ఇష్యతే" కాత్యునికోశముపేరు నామమాల. వామనుని కావ్యాలంకారసూత్రవృత్తిలో (1-3-6) నొకభాగమైన నామమాలాప్రతీకముదాహరింపఁబడినది. అమరవ్యాఖ్యాతయగుక్షీరస్వామి 3 వ కాండ 3 వ వర్గ 213 శ్లోకమునకు వ్యాఖ్యానమును వ్రాయుచు "స్త్రీకటీవస్త్రబంధేపి నీవీ(విః) పరిపణేపిచ। శివాగారీఫేరవయో ర్ద్వంద్వం కలహయుగ్మయోః। స్త్రియాః కటీవస్త్రస్య బన్ధనం। యత్కాత్యః-నీవిర్గ్రంథనం నార్యా జఘనస్థస్య వాససః। పరిపణో రాజపుత్రాది బాధకః। అపిశబ్దా దాయవ్యయశుద్ధం ధనం। కారాచ.

భాగురి వ్రాసిన కోశము త్రికాండము. దీనిని సర్వానందుఁడు, రాయముకుటుఁడు మొదలగువారు తమగ్రంథములయం దుదాహరించియున్నారు. అక్షై

క్సుపండితుఁ (Aufrecht) డేయభిప్రాయముతో నట్లుచెప్పెనో మనకుఁదెలియదు గాని భాగురిశ్లోకములను త్రికాండశ్లోకములను తైపారు వేసిన మొదల నది కేవల మసంభావ్యముగాఁ గానరాదు. త్రికాండములో లింగములు తెలుపఁబడలేదని సర్వానందుఁడు చెప్పుచున్నాఁడు. భాగురిగ్రంథమునుండి యుదాహరింపఁబడిన శ్లోకములలోఁ గూడ లింగములు తెలుపఁబడలేదు. క్షీరస్వామి, అమరములో నుదాహరించిన శ్లోకములలోఁగూడ లింగమును దెలుపుగుఱుతులెవ్వియును లేవు. ఈరెండు ననుష్టుప్ శ్లోకములలో వ్రాయఁబడె ననియుఁ బర్యాయపదములతోఁ గూడిన వనియు నుదాహృతశ్లోకములనుబట్టి మనము తెలిసికొనవచ్చును. భాగురిః-బ్రహ్మసూః ఋష్యకేతుశ్చ విష్వక్సేనాత్మజాగ్రజః। నానత్యదస్రౌ యమజౌ అగ్రజా వశ్వినీసుతౌ" ఈత్రికాండ మమరముకంటె వేరైనదని చెప్ప నవసరము లేదు.

## —। రత్నకోశము ।—

సర్వానందుఁడు చెప్పినట్లు రత్నకోశము లింగములనుబట్టి పరిచ్ఛేదములుగా విభజింపఁబడియున్నది. ఇందు, పర్యాయపదములు కూర్పఁబడినవి. భిన్నలింగములగల యేదైన నొకపదము ప్రత్యేకపదముచేఁ గాని విభక్తిచేఁ గాని గుచ్ఛమునుండి వేఱుచేయఁబడుచున్నది. ఎట్లనఁగా;—స్త్రీ లజ్జాపత్రపా వ్రీడా మందాక్షం షండకే త్రపా। వీర్యం వీర్యాతిశక్తితా॥

## —। మాల, దాని గ్రంథకర్త ।—

క్షీరస్వామి హేమచంద్రుఁడు మాలానిఘంటువును దానిగ్రంథకర్తను దమనిఘంటు వ్యాఖ్యానములయందుఁ జెప్పెనిరి. తఱచుగా సర్వానందరాయముకుటులచేత నొకటిరెండుసారులు క్షీరస్వామిహేమచంద్రులచేత నుదాహరింపఁబడిన అమరమాలానిఘంటువే మాల యని వ్యవహరింపఁబడుచున్నట్లు కానుపించుచున్నయది. ఎట్లనఁగా; "శ్యేనా పత్రిశశాదనా।" ఇత్యమరమాలా. అని రాయముకుటుఁడు. "శ్యేనః పత్రిశశాదనా" అని క్షీరస్వామి. రాయముకుటుఁడు అమరము 2-5-15 అమరశ్లోకమునకు వ్యాఖ్యానము వ్రాయుచు "శ్యేనా పత్రిశశాదనా" అని యుదాహరించెను. "తోయోత్థితం తత్పులినం సైకతం సికతామయం। నిషద్వరస్తుజంబాలః పంకోఽస్త్రీ శాదకర్దమౌ" అనుశ్లోకమునకు వ్యాఖ్యానము చేయుచు, తదేవ ద్వీప మితి మాలా। అని వ్రాసియున్నాఁడు.

"వా నా ద్వీపం చ పులినం" ఇత్యమరమాలాయామ్. త్రికాండచింతామణి, అమరమాల యనునీరెండును లింగములనుబట్టి పరిచ్ఛేదములుగా విభజింపఁబడియున్నవి. ఈయమరమాలను రచించినవాఁ డమరదత్తుఁడు. ఇతఁ డమరసింహునితరువాతఁ బ్రాచీననిఘంటుకర్త. హలాయుధుఁ డమరదత్తునిముఖ్యమైన ప్రమాణముగా గ్రహించెను. కొన్నిచోట్ల మాలలోని శ్లోకములనే హలాయుధుఁడు తననిఘంటువునందు వ్రాసికొనెను. మాల తప్పుచేతనో మఱియేకారణముచేతనో గాని యితరప్రాచీననిఘంటువులనుండి భేదించుచున్నది "ద్రప్సం దధ్యఘనం స్యాదితి" మాలా। ద్రప్సం దధ్యఘనం తథా। ఏతచ్చ ద్రప్సం శరమితి భాగురిపాఠే సరమితి బుద్ధ్వా మాలాకృద్భ్రాంతః

—। వాచస్పతికోశము ।—

ఇది శబ్దార్ణవమై యుండవచ్చును దీనిలో ననేకపర్యాయపదములు నొక శబ్దమునకనేకరూపములుఁ బ్రతిపాదితము లగుటచే దీనికి శబ్దార్ణవ మనుట సార్థకము. "వలిక్నీ బాలగర్భిణీ। ప్రష్ఠౌహీ గర్భిణీతి సర్వే। అసిక్నీ బాలగర్భిణీతి భాగురిః। కృష్ణపాకఫలః కృష్ణఫలపాకో వనాలకః। కృష్ణపాకః పాకకృష్ణః ఫలకృష్ణో వనాలయః। పాకకృష్ణఫలః పాకఫలకృష్ణశరాస్యకః। ఫలపాకః పాకఫలో భోలః కృష్ణఫలో రసః। ఇతి వాచస్పతిః। ఇ ట్లనుష్టుప్ఛందస్సులోనే వ్రాయఁబడినది. హేమచంద్రుఁ డభిధానచింతామణికి వ్రాసినవ్యాఖ్యానములో "దీనిలోనివిశేషములకు వాచస్పతి మొదలగువారు ప్రమాణ"మని వ్రాసెను. "మల్లికా శతభీరుశ్చ గవాక్షీ భద్రమల్లికా। శతభీరు ర్మదయంతీ భూపదీ తృణశూన్యకం। దశపూరం దశపురం పవనం జీవితాహ్వయం। స్త్రామాణ్యాం వాసుకే ర్వ్యాఘ్రీ ర్వ్యాళ్ళ త్రిక్షవపాలతః। ప్రపంచశ్చ వాచస్పతి ప్రభృతేరిహ లక్ష్యతాం। దీనియందు నానార్థవర్గముకూడఁ గలదు. యథా "కోశో దివ్యథనేపిస్యా త్తుట్కులాసిపిధానయోః। పనసాదిఫలస్యాంతః కోశ శ్శబ్దస్యసంగ్రహః। ఇతి మూర్ధన్యాంతే శబ్దార్ణవః।

—। ధన్వంతరి ।—

ఇతఁ డమరసింహునికి ముందువాఁడు, వైద్యనిఘంటుప్రణేత.

—। అమరసింహుఁడు, నామలింగానుశాసనము ।—

అమరసింహుని నామలింగానుశాసనము మూఁడుకాండములుగా విభజింపఁబడినది. ప్రతికాండము వర్గములుగా విభక్తమైనది. ప్రథమకాండములో

స్వర్గవ్యోమ దిక్కాల ధీశబ్దాదినాట్యపాతాళ భోగినరకవర్గులు తొమ్మిది, రెండవ కాండములో పృథ్వీపురశైలవనౌషధి సింహాదిమనుష్య బ్రహ్మక్షత్రవైశ్య శూద్రాదివర్గులు పది, మూఁడవదానిలో విశేష్యనిఘ్నసంకీర్ణ నానార్థావ్యయలింగాది సంగ్రహవర్గులును గలవు. ఇందలి విషయమునుబట్టి చూడఁగా నామమాత్రలింగమాత్రతంత్రములను ధన్వంతరి మొదలగువారు వ్రాసిన వనౌషధిపదములతోఁ గలిపి యీయమరకోశము వ్రాయఁబడినట్లు కానవచ్చుచున్నది. ఇందులో శబ్దముల లింగములు విభక్తులచేతను స్త్రీ పుమాన్ ఇత్యాది శబ్దములచేతను దెలియఁజేయఁబడుచున్నవి. సాంకర్యమును నివారించుట కేశబ్దమునకు "అథ" శబ్దము ముందునో "తు" అనునది వెనుకనుంతునో ఆశబ్దము ముందు వచ్చుశబ్దములనుండి వేఱుచేయఁబడుచున్నది. పర్యాయపదసమూహమందు జంతువులకుఁ గాని వస్తువులకుఁ గాని సంబంధించినపదము లన్నియు వరుసగాఁ జెప్పబడియున్నవి. నానార్థవర్గములోని పదములు వానియంతములనుబట్టి యేర్పఱుపఁబడినవి. అవ్యయము లన్నియు నొకవర్గముగాఁ జెప్పఁబడినవి. కొనవర్గము లింగనిర్ణయమును జెప్పుచున్నది.

—॥ అమరసింహుఁడు-బౌద్ధుఁడు ॥—

"గ్రంథారంభేఽభీప్సితసిద్ధిహేతుం జిన మనుస్మృత్య" అని క్షీరస్వామి. "అత్రా నుక్తోపి శాక్యలక్షణోఽర్థో జ్ఞానదయాదిభి స్స్పష్టం ప్రతీయతే" అని సర్వానందుఁడు చెప్పుచున్నాఁడు. ఈయమరసింహుఁడు విక్రమాదిత్యునిసభలో నున్న తొమ్మండుగురిలో నొకఁడని చెప్పఁబడుచున్నాఁడు. ఆఱవశతాబ్దమునకు ముందే యతఁడు జీవించియుండవలెను. ఈనిఘంటువు చైనాభాషలో ననువదింపఁబడెను. జినేంద్రబుద్ధి వ్రాసినకాశికావివరణపంజికలో "తంత్రం ప్రధానే సిద్ధాంతే" అను నమరవచన ముదాహరింపఁబడిన దని డాక్టరు బండారుకారు కనిపెట్టె నని అమరకోశోపోద్ఘాతమునందు (K. G. Oka) కృష్ణజీ గోవింద ఓకా పండితుఁడు వ్రాసెను. ఆజినేంద్రబుద్ధి యెనిమిదవశతాబ్దప్రారంభమం దుండె నని పాఠకపండితుఁడు (Prof. Pathaka) కనఁబఱిచెను. విక్రమార్కశకము 789 లో వ్రాయఁబడిన అమోఘవృత్తిలోఁ గూడ నమరకోశ ముదాహరింపఁబడెను. కావ్యములకు వ్యాఖ్యానములు వ్రాసిన యిటీవలివారైనవ్యాఖ్యాత లందఱును దానినిఁ బ్రమాణముగా గ్రహించి యందలి శ్లోకములను బలుమా ఱుదాహరించుటవలన దీని యుపయోగము, లోకప్రసిద్ధి,

బాగుగాఁ దెలియఁబడుచున్నది. పాణిని అష్టాధ్యాయిపలె నిదియును దరువాత వచ్చిన గ్రంథకర్తల గ్రంథముల నన్నిటి వెనుకకుఁ ద్రోసిపుచ్చినది.

అమరకోశవ్యాఖ్యాతలు—వ్యాఖ్యానములు.

1. పదునొకండవశతాబ్దముయొక్క కడపటిభాగమం దున్న భట్టక్షీరస్వామి వ్రాసిన అమరకోశోద్ఘాటన మమరవ్యాఖ్యానములలో మిక్కిలి ప్రాచీనమైనది. అది యిప్పటికి వాడుకలో నున్నది. ఇతఁడు తన యమరవ్యాఖ్యానములో భోజరాజును రాజశేఖరునిఁ బేర్కొనియున్నాఁడు. క్షీరస్వామిని వర్ధమానుఁడు తనగణరత్నమహోదధిలో "క్షీరస్వామినాపి" "మార్ష్టోమారివ ఇత్యపి" అని యుదాహరించెను. గౌడోపాధ్యాయ శ్రీభోజు లనుముగ్గురు ప్రాచీనామరవ్యాఖ్యాతలను వర్ధమానుఁడు చెప్పుచున్నాఁడు. వారిగ్రంథములను మన మెఱుఁగము. ఈక్షీరస్వామి వ్రాసిన వ్యాఖ్యానము మిక్కిలి సులభముగా నున్నది. ఇతఁడు నూఱుగురు గ్రంథకర్తల ప్రమాణములఁ జూపించుచుఁ గొన్నిచోట్ల మూలమును ఖండించుచు మఱికొన్నిచోట్ల సమర్థించుచు వ్యాఖ్యానమును వ్రాసెను.

2. తరువాత వ్యాఖ్యాత, ఆర్తిహరుఁ డనువానికుమారుఁడైన సర్వానందవంద్యఘటీయుఁ డనువాఁడు. ఇతఁడు 1159 లోఁ బదిప్రాచీనవ్యాఖ్యానములను జూచి నూతనముగా, టీకాసర్వస్వ మనునొకవ్యాఖ్యానమును రచించెను. ఇతనివ్యాఖ్యానము మిక్కిలి ప్రయత్నోత్పాదకము. ఇది క్షీరస్వామివ్యాఖ్యానమునకుఁ దక్కువకాదు. రాయముకుటునివ్యాఖ్యానమును గూడఁ గలుపుకొని బంగాళాదేశములోఁ బుట్టిన యమరవ్యాఖ్యానముల కన్నింటికిని యిదిమూలగ్రంథము.

3. వంగదేశపువ్యాఖ్యాతలచేఁ దఱచుగా నుదాహరింపఁబడు ప్రాచీనవ్యాఖ్యానము బౌద్ధుఁడైన సుభూతి లేక సుభూతిచంద్రుఁ డనువాఁడు రచించిన కామధేనువు. ఇది టిబెట్భాషలో నున్నది.

1173 సం॥ లోనున్న శరణదేవుఁడు వ్రాసిన దుర్ఘటవృత్తిలో నీసుభూతిపేరు వక్కాణింపఁబడినది.

4. రాయముకుటమణి లేక తఱచుగా రాయముకుటుఁ డని, ఉపాధినామముగల బృహస్పతి యనుగ్రంథకర్త 1431 వ సం॥లో రచించిన పదచంద్రిక యనునది మఱియొకవ్యాఖ్యానము. దీనికిఁ బ్రాచీనవ్యాఖ్యానము లాధారములు. ఈగ్రంథకర్తకు నివాసస్థానము వంగదేశములో నున్న రాఢాపురము.

ఇతనితండ్రిపేరు గోవిందుఁడు. విశ్రాముఁడు, రాముఁడు, మొదలగువా రీతని పుత్రులు. ఈరాయముకుటుఁడు తనయమరవ్యాఖ్యానములో 270 మందిగ్రంథకర్తల వచనములఁ బ్రమాణముగా గ్రహించె నని ఆఫ్రెక్టు (Aufrecht) పండితుఁడు చెప్పుచున్నాఁడు.

5. భట్టోజీదీక్షితుని కుమారుఁడైన భానోజీదీక్షితుఁడు వ్రాసిన వ్యాఖ్యానము వ్యాఖ్యాసుధ. దానికి రామాశ్రమి యని నామాంతరము కలదు. దీనిని వాఘులవంశస్థుఁడైన కీర్తిసింహునిప్రార్థనచే 17 వ శతాబ్దములో భానోజీదీక్షితుఁడు వ్రాసెను. గ్రంథకర్త యితరనిఘంటువులనుండి శ్లోకములను బ్రమాణముగా నుదాహరించుటవలన మూలమును సమర్థించుచుఁ బెంచుచు విపులముగా వ్రాసెను.

6. నారాయణశర్మ 1619 సం॥రములో నమరకోశపంజిక లేక పదార్థకౌముది యనువ్యాఖ్యానమును వ్రాసెను.

7. రామనాథవిద్యావాచస్పతి 1633 లో త్రికాండవివేక మను నొక వ్యాఖ్యానమును రచించెను. దీనియుపోద్ఘాతములోఁ బెక్కు ప్రమాణశ్లోకము లుదాహరింపఁబడినవి.

8. గౌరాంగమల్లికుఁ డనువానిపుత్త్రుఁడు భరతమల్లికుఁడు లేక భరతసేనుఁడనువాఁడు వ్రాసిన యమరవ్యాఖ్యానము మిక్కిలి ప్రశస్తమైనది. విశదముగాను విపులముగా నున్నది. వోపదేవుని వ్యాకరణము ననుసరించి దీనిలో శబ్దముల వ్యుత్పత్తులు వ్రాయఁబడినవి. ఈగ్రంథకర్త 18 వ శతాబ్దము మధ్యను జీవించెను. 1639 లో నున్నవోపదేవుని కవికల్పద్రుమమునకు వ్యాఖ్యానము వ్రాసిన దుర్గాదాసుఁ డతనిని తనగ్రంథమందు, పలుచోట్ల నుదాహరించెను. ఎట్లనఁగా:—"క్షినివాసగత్యో రాధారే క్తిః ఇ త్యమరటీకాయాం భరతః (కవికల్పద్రుమః) ఘుజఁతోపి క్వచి న్నపుంసక మితి ధాతుప్రదీపే, ఇత్యమరటీకాయాం భరతః"

9. శివరామచక్రవర్తికిఁ బార్వతికిఁ గుమారుఁడైనమథురేశవిద్యాలంకారుఁడు 1666 సం॥ లో నమరకోశమునకు సారసుందరి యనునొకవ్యాఖ్యానమును వ్రాసెను. "శాకే సోమ ర సేషు భూమి గణితే శ్రీసార్వభౌమాత్మజో దుర్గాశాస ఇమాం చకార విశదాం టీకాం స్వబోధా దపి॥ గజాష్టతిథియుక్శాకే విద్యాలంకార ధీమతా। లింగాదిసంగ్రహేటీకాం నిర్మమే సారసుందరీం॥

శివరామచక్రవర్తీ జనకః పార్వతీ ప్రసూః యస్య స మధురేశోఽసౌ చకార సారసుందరీమ్" ఇతఁడు సుపద్మవ్యాకరణానుసారముగా శబ్దముల వ్యుత్పత్తులను వ్రాసెను. ఈమధురేశుఁ డమరకోశసరణి నవలంబించి "శబ్దరత్నావళి"యను మఱియొక నిఘంటువును వ్రాసెను.

ఇప్పుడు నేను జెప్పినవ్యాఖ్యానములు కాక నామలింగానుశాసనము నకు మఱి నలుబది వ్యాఖ్యానము లున్నవి. వాని నన్నిటి నిచట గ్రంథవిస్తర భీతిచే వ్రాయలేదు. కోల్బ్రూకు తానమరమునకు వ్రాసిన యుపోద్ఘాతములో నచ్యుతోపాధ్యాయుని వ్యాఖ్యాప్రదీపమును నీలకంఠుఁడు రామతర్కవాగీశుఁడు వ్రాసిన మఱిరెండు వ్యాఖ్యానములను జెప్పెను. వీరిలో రామతర్కవాగీశుఁడు కలాపవ్యాకరణము ననుసరించి శబ్దవ్యుత్పత్తులను వ్రాసెను. రఘునాథచక్రవర్తి వ్రాసిన త్రికాండచింతామణి మహేశ్వరుఁడు వ్రాసిన యమరవివేకము నమరకోశమునకు నవీనవ్యాఖ్యానములు.

## —॥ అగ్నిపురాణమందలి నిఘంటువు ॥—

అగ్నిపురాణమం దొకనిఘంటు వున్నది. దానిలోఁ గొన్నిశ్లోకములను విడిచినయెడల నమరమే మరల నందు వ్రాయఁబడినట్లు కానవచ్చుచున్నది. అమరశ్లోకము లన్నియును గ్రంథకర్త చేసిన మఱికొన్నితప్పులు నందుఁ గానవచ్చుచున్నవి. ఎట్లనఁగా; పశ్చాన్నితంబః స్త్రీకట్యాః క్లీబేతుజఘనం పురః (అ-పు-పే 731-అ 18) అమరము-2-6-74 సమ్మార్జనీ శోధనీ స్యాత్సంకరోఽవకర స్తథా (పే. 726-అ 11. అమరము 2-2-78.) ఖదిరపర్యాయమైన బాలతనయశబ్దము తప్పని క్షీరస్వామి అమరవ్యాఖ్యానములోఁ జెప్పెను. అమరమందువలెనే దీనిలోను ముందు బుద్ధునిపేళ్లు తరువాత బ్రహ్మాదిదేవతలపేరులు చెప్పఁబడినవి. అమరమందుకంటె దీనిలో నూతనవిశేషము లెవ్వియు లేవు. దీనిలో నధ్యాయములవరుస క్రిందిగా నున్నది 1 స్వర్గపాతాళాదివర్గములు. 2 అవ్యయవర్గము 3 నానార్థవర్గము. 4 భూమివనౌషధ్యాదివర్గములు. 5, 6, 7 నృబ్రహ్మక్షత్రియవిట్ఛూద్రాది వర్గములు. 8 సామాన్యనామలింగములు.

## —॥ పురుషోత్తమదేవుఁడు-అతనిగ్రంథములు ॥—

ఈపురుషోత్తమదేవుఁడు పాణిన్యష్టాధ్యాయికి భాషావృత్తి యను నొక వ్యాఖ్యానమును, త్రికాండశేషము, హారావళి, వర్ణదేశన, అనుమూఁడునిఘంటువులను వ్రాసెను. ఏకాక్షరకోశము ద్విరూపకోశము కూడ నతఁడే వ్రాసె

నని వ్యవహరింపఁబడుచున్నది. ఆతనికాల మింతవఱకు నిశ్చయింపఁబడలేదు. కాని 1659 లో జీవించిన సర్వానందుఁ డతనినాలుగు గ్రంథములనుండి శ్లోకముల నుదాహరించుటచే సర్వానందుని కీతఁడు ముందువాఁ డని మన మూహించుకొనవలయును. గోయిచంద్రుఁడు సంక్షిప్తసార మను గ్రంథమునకు వ్రాసినవ్యాఖ్యానములో నితనిభాషావృత్తినుండి కొన్నివాక్యముల నుదాహరించి యుండుటచే నితఁడు నాశతాబ్దమువాఁడే యని మనము తెలిసికొనవలయును. మంఖుఁడు గాని హేమచంద్రుఁడు గాని తమ గ్రంథములలో నెచ్చటను నితనిని గాని యితనిగ్రంథములను గాని పేర్కొనలేదు భాషావృత్తిప్రథమశ్లోకమునకు వ్యాఖ్యానము వ్రాయుచు నీ గ్రంథము నితఁడు లక్ష్మణసేనునిప్రార్థనపై వ్రాసితి నని చెప్పెను. (వైదికస్య ప్రయోగార్థినో రాజ్ఞో లక్ష్మణసేనస్య ఆజ్ఞయా ప్రకృతే కర్మణి ప్రసంజన్ వృత్తే ర్లఘుతాయాం హేతు మాహ (భాషావృత్తి) 1169 లో లక్ష్మణసేనుఁడు సింహాసన మధిష్ఠించెను, గావున, నీపురుషోత్తమదేవుఁడు వ్రాసిన భాషావృత్తి తక్కినమూఁడుగ్రంథములు లక్ష్మణసేనుఁడు సింహాసనమునకు రాకముందే రచింపఁబడియుండవచ్చును. కావున 1159 సం॥ లో సర్వానందుఁడు పురుషోత్తమదేవుని గ్రంథముల నుదాహరించి యుండుట సమంజసమే. జనమేజయుఁడు ధృతిసింహుఁడు పురుషోత్తమదేవునికి సమకాలికులు. శబ్దార్ణవము, ఉత్పలిని, సంసారావర్తము నను నీమూఁడునిఘంటువులకుఁ బ్రాయికముగా వాచస్పతివ్యాడివిక్రమాదిత్యులు ప్రణేతలై యుందురు పురుషోత్తమదేవుఁడు తనగ్రంథములయందు వీరినిఁ బ్రమాణముగా నుదాహరించెను. అమరునివలె నితఁడును బౌద్ధుఁడే.

త్రికాండశేషము- ఇది యమరముయొక్క వెలితినిఁ బూర్తిచేయుటకు రచింపఁబడినది యని దీనిపేరుచేతనే తెలియవచ్చుచున్నది. అమరుఁడు విడిచిపెట్టిన శబ్దములను మాత్రమే యిందులో సంగ్రహించితి నని గ్రంథకర్త గ్రంథాదియందుఁ జెప్పియున్నాఁడు. అమరునిక్రమమునే యనుసరించి మఱికొన్నిపర్యాయపదములఁ జేర్చెను. అందు కుదాహరణముగా నమరుఁడు చెప్పిన బుద్ధుని పదునేడునామములకు మఱిముప్పదియేడు నామములను జేర్చెను. అమరుఁడు చెప్పిన గౌతమబుద్ధుని యేడుపేర్లకు మఱి మూఁడింటిని గలిపెను. ఇవి గాక రాహులదేవదత్తశ్రావకప్రత్యేకబౌద్ధాదినామములను జేర్చెను. ఇవి యమరకోశములో లేవు. అమరునివలె ననుష్టుప్ శ్లోకములను గాక హలాయుధుఁ డభిధానరత్నమాలలోవలె ననేకవిధములైనవృత్తములను వాడుకచేసెను.

గ్రంథకర్త హారావళిలో నరుదైనశబ్దములను సంగ్రహించితి నని ప్రతిజ్ఞఁ జేయుచున్నాఁడు. "హారావళీ నిర్మితేయం మయా ద్వాదశవత్సరైః" దీనిని గూర్చుటకుఁ బండ్రెండుసంవత్సరములు కవి కష్టపడెనఁట, దానిలోని శ్లోకసంఖ్య 270 మాత్రమే ఆశ్లోకములు రెండుభాగములుగా విభజింపఁబడి యున్నవి. వానిలో మొదటిది పర్యాయపదములు. వానిలోఁ బ్రతిపర్యాయ పదసంఘమును (1) పూర్ణశ్లోకముగాను (2) అర్ధశ్లోకముగాను (3) చతుర్థపాదముగాను విభక్తములై యున్నవి. నానార్థములు కూడ మూఁడుభాగములుగా విభజింపఁబడియున్నవి. వానిలో నొకశబ్దముయొక్క యర్థము (1) అర్ధశ్లోకముచేఁ గాని (2) చతుర్థభాగముచేఁ గాని (3) ఏకపదముచేఁగాని వివరింపఁబడుచున్నది.

వర్ణదేశన-వచనరూపముగా వ్రాయఁడిన గ్రంథము. శబ్దలక్షణమును బ్రతిపాదించుచున్నది. గ్రంథకర్త దానిప్రయోజనమును గ్రంథాదియం దిట్లు చెప్పుచున్నాఁడు. "అత్ర హి ప్రయోగే। బహుదృశ్వనాం శ్రుతిసాధారణ్యమాత్రేణ గృహ్ణతాం ఖురక్షురప్రాదౌ ఖకారక్షకారయోః సింహసింఘానకాదౌ హకారఘకారయో స్తథా గాడాదిలిపి సాధారణ్యాత్ హిండీర గుడాకేశాదౌ హకారడకారయోః భ్రాంతయ ఉపజాయంతే। అత స్తద్వివేచనాయ క్వచి ద్ధాతుపారాయణే ధాతువృత్తిపూజాదిషు ప్రవ్యక్తలిఖనేన ప్రసిద్ధోపదేశేన ధాతుప్రత్యయోణాది వ్యాఖ్యా లిఖనేన క్వచి దాప్తవచనేన శ్లేషాదిదర్శనేన వర్ణదేశనే య మారభ్యతే॥ భాషానుభవములేని వారు శబ్దశ్రవణమాత్రముచే ఖురక్షురప్రశబ్దములలోనున్న ఖకారక్షకారములను, సింహసింఘానకశబ్దములలోనున్న హకారఘకారములను హిండీర గుడాకేశశబ్దములలోనున్న హకారడకారములను గాడభాషావర్ణములయందువలె వర్ణసాదృశ్యమును బట్టి తప్పుగా నుచ్చరింతురు. కావున ధాతుపారాయణమును, ధాతువ్యాఖ్యానములను వ్యుత్పత్త్యర్థములను ననుసరించిపై శబ్దములఁ జర్చించుట యీ వర్ణదేశనయొక్క ముఖ్యప్రయోజనము.

—॥ శాశ్వతుని యనేకార్థసముచ్చయము. ॥—

ఇది యొక నానార్థనిఘంటువు. ఇది 800 అనుష్టుప్ శ్లోకములలో వ్రాయఁబడినది. ఇది యాఱుభాగములు. మొదటి మూఁడుభాగములలోఁ బ్రథమభాగమందు, ప్రతిశబ్దముయొక్క నానార్థములు పూర్ణశ్లోకముచేతను ద్వితీయ

భాగమం దర్ధశ్లోకముచేతను ద్వితీయభాగమందు శ్లోకచతుర్థపాదముచేతను జెప్పఁబడినది. నాల్గవభాగము గ్రంథపూర్తికొఱకు నిర్దిష్టమైనది. అయిదాఱు భాగములలో నవ్యయములు చెప్పఁబడినవి.

ఈవిభాగము తప్ప నిందులో నొకక్రమము లేదు. శబ్దము లన్ని యు యథాయథముగా నున్నవి. శబ్దరూపముచేతనే లింగము తెలియఁజేయఁబడుచున్నది. పురుషోత్తమదేవుని హారావళి మహాక్షపణకుని యనేకార్థధ్వనిమంజరి యీరీతిగానే యున్నవి.

శాశ్వతునికాల మింతవఱకు నిర్ణయింపఁబడలేదు మహాబలుఁడు వరాహుఁడు నను మహాకవుల సలహాపైని వ్రాసిన తనగ్రంథమును విద్యావిలాసుని యాస్థానమందున్న ఘుకులుఁడు మొదలగువారు జాగ్రత్తతోఁ బరిశీలించి రని యితఁడు గ్రంథాంతమందు వ్రాసెను. ఈవరాహుఁడే వరాహమిహిరుఁ డని Borooah (బోరా) పండితుఁడు, Pavolini (పివోలిన్) పండితుఁడు సమర్థించిరి. ఈవరాహమిహిరుఁ డాఱవశతాబ్దము నుండెను. అమరకోశములోని కొన్ని యర్ధశ్లోకములు కొన్ని పూర్ణశ్లోకములు శాశ్వతుని గ్రంథమందుఁ గాన వచ్చుటచే శాశ్వతుఁడమరునికిఁ దరువాతివాఁ డని K. G. Oka (ఓకా) పండితుఁడు సమర్థించెను క్షీరస్వామివంటి ప్రాచీనగ్రంథకర్త లతనిశ్లోకముల నుదాహరించిరి. కావున నతఁ డాఱవశతాబ్దమునకు దగ్గఱగా జీవించియుండవచ్చును.

### —॥ భట్టహలాయుధుని యభిధానరత్నమాల. ॥—

ఇది యయిదు కాండములుగా విభజింపఁబడి యున్నది. మొదటివి స్వర్భూమిపాతాళసామాన్యకాండలు. ఈనాలుగును బర్యాయపదములతోఁ గూడినవి. ఐదవది యయిన యనేకార్థకాండములో నానార్థములు నవ్యయములుఁ జెప్పఁబడినవి. విభక్త్యంతరూపములచే లింగములు తెలుపఁబడుచున్నవి. తక్కినవిషయములలో నమరకోశమువలె నున్నది. ఇందలిశ్లోకసంఖ్య తొమ్మిదివందలు. ఇం దనుష్టుప్శ్లోకములే గాక నానావిధవృత్తములు కలవు. అభిధానచింతామణికి వ్యాఖ్యానమైన సారోద్ధార మనుగ్రంథమందు వల్లభగణి యను వాఁడు హలాయుధటీకను బేర్కొనెను.

హలాయుధుఁడు అమరదత్తుని, వరరుచిని, భాగురిని, వోపాలితుని దనకుఁ బ్రమాణభూతులనుగాఁ బరిగ్రహించెను. "ఇయ మమరదత్త వరరుచి భాగురి వోపాలితాది శాస్త్రేభ్యః। అభిధానరత్నమాలా కవికంఠవిభూషణార్థ

ముద్ద్రియతే" ॥ పంద్రెండవశతాబ్దమునకుఁ బైఁగా హలాయుధునిశ్లోకములు వోపాలితునిశ్లోకములు నితరగ్రంథకర్తలచే నుదాహరింపఁబడినవి మహేశ్వరుఁడు వోపాలితుని, మంఖుఁడు హలాయుధుని బ్రమాణభూతులనుగా నెన్నుకొనిరి. క్షీరస్వామి వోపాలితుని గాని హలాయుధుని గాని చెప్పలేదు. హలాయుధుఁడు పదియవశతాబ్దమం దుండె ననియు, మాన్యఖేటపాలకుఁ జైనమూఁడవకృష్ణరాజును గౌరవించుటకుఁ గవిరహస్యమును (ధాతునిఘంటు) ధారారా జైనముంజవాక్పతి కంకితముగా పింగళచ్ఛందస్సునకు మృతసంజీవనీవృత్తి యను నొకవ్యాఖ్యానమును వ్రాసెనని Ludwig Heller పండితుఁడు R. G. భండార్కారు చెప్పియున్నారు.

—॥ యాదవప్రకాశకుని వైజయంతి. ॥—

ఇదికూడఁ బర్యాయపదములు నానార్థములు నని రెండుభాగములుగా నున్నది. వానిలో మొదటిది స్వర్గాంతరిక్షభూమిపాతాళసామాన్యకాండములుగా విభజింపఁబడియున్నది. రెండవభాగము ద్వ్యక్షరత్ర్యక్షరశేషకాండ లని మూఁడుభాగములుగా విభజింపఁబడినది. ఈకాండము లన్నియుఁ బ్రత్యేకముగా నొక్కొక్కటి యధ్యాయములుగా విభజింపఁబడియున్నది. పర్యాయపదనానార్థపదభాగములు రెండును నమరములోనివానికంటె విస్తీర్ణతరముగా నున్నవి. నానార్థభాగమందు పదములకారాదిగా నుంచఁబడినవి. ద్వ్యక్షరత్ర్యక్షరానేకాక్షరములతోఁ గూడిన నానార్థపదములు మూఁడుకాండములుగా విభజింపఁబడినయవి. ప్రతికాండము పుంలింగాధ్యాయము, స్త్రీలింగాధ్యాయము, నపుంసకలింగాధ్యాయము, అస్వల్లింగాధ్యాయము, నానాలింగాధ్యాయము నని లింగక్రమమున మరల విభజింపఁబడినది. శేషకాండమునకు మఱినాలుగధ్యాయములు చేర్పఁబడినవి. వానిలో వ్యస్తపదముచేఁగాని సమస్తపదముచేఁ గాని మఱియొకవస్తువును బోధించు కొన్నిశబ్దములకుఁ బర్యాయపదములు మొదటిదానిలో నున్నవి. రెండవదానిలో నానార్థములుగల అవ్యయములు, మూఁడవదానిలో నవ్యయములకుఁ బర్యాయపదములు, నాల్గవదానిలో లింగనియమములుఁ గలవు. పరిభాష లమరములోని పరిభాషలే. స్త్రీ, క్లీం, నపుం, మొదలగు గుఱుతులను నపుంసకలింగము మొదలగువానికి వాడుకచేసెను దీనిలో వైదికశబ్దములు మెండుగా నున్నవి.

1017—1137 సంవత్సరములలో జీవించియున్న శ్రీరామానుజమునికి మొదట గురువు, తరువాత శిష్యుఁడు నైనయాదవప్రకాశకు లీ నిఘంటువును

రచించినవాఁడు. 11 వ శతాబ్దమధ్యమున దీనిఘంటువు రచింపఁబడెను. గ్రంథకర్త జన్మస్థానము తిరుప్పాట్కులి లేక గృధ్రసరస్సు. ఇది కాంచీపురసమీపమున నున్నది. మొదట నితఁడు దృఢతరశంకరసిద్ధాంతాభినివిష్టుఁడు, కానకు శ్రీరామానుజాచార్యోపదేశసామర్థ్యముచేఁ దచ్ఛిష్యుఁడయ్యెను.

## —। మహేశ్వరుని విశ్వప్రకాశ. ।—

ఇదియు నొకనానార్థనిఘంటువు. ఇందలి పదము లంత్యాక్షరనియమముతో నమర్పఁబడినవి. ఒకయక్షరముతో నంతమగు శబ్దము లొకటిమొదలుకొని యేడువఱకు మరల గుంపులుగా విభజింపఁబడినవి. ఎట్లనఁగా:—కైకకం, కద్వికం, కత్రికం, కచతుష్కం, కపంచకం, కషట్కం, కసప్తకం, ఈయవాంతరవర్గములలో నకారాదిక్రమము లేదు. పదము లన్నియు నియమము లేకుండఁ జెప్పఁబడినవి. గ్రంథాంతమున దవ్యయము లక్షరాంతనియమముతోనే చెప్పఁబడినవి శబ్దముల లింగములు శబ్దోచ్చారణముచేతనే తెలియఁజేయఁబడినవి. అవసరమున్నచోట భిన్నపదములచేఁ జెప్పఁబడినవి. స్త్రీలింగపుంలింగాదిరూపములతోనే శబ్దములు చెప్పఁబడినవి. స్త్రీ పుం మొదలగుశబ్దములు వాడుకచేయఁబడలేదు. ఆద్యంతములయందు గొన్నివృత్తములు తప్పఁ దక్కిన శ్లోకము లన్నియు ననుష్టుప్పులే. గ్రంథాదియం దీగ్రంథకర్త యొక శ్లోకములో భోగీంద్రుఁడు, కాత్యాయనుఁడు, సాహసాంకుఁడు, వాచస్పతి, వ్యాఢి, విశ్వరూపుఁడు, అమరుఁడు, మంగళుఁడు, శుభాంకుఁడు లేక శుభాంగుఁడు, గోపాలితుఁడు, భాగురి మొదలగువారు తనకుఁ బ్రమాణభూతు లని చెప్పియున్నాఁడు.

శ్లో॥ భోగీంద్ర కాత్యాయన సాహసాంక వాచస్పతివ్యాఢిపురస్సరాణాం। సవిశ్వరూపామరమంగళానాం శుభాంగగోపాలితభాగురీణాం। కోశావకాశాత్ప్రకటప్రభావసంభావితానర్ఘ్యగుణస్య ఏషః। సంపాదయ న్నేష్యతి వాంఛితార్థాన్నిత్యం సచింతామణితాం కవీనాం॥ ఆమిత్రశైలచరమాచలమేకలాద్రి కైలాసభూమివలయాద్య దిహాస్తి కించిత్। ఏకత్రసంభృత మగోచరశబ్దరత్న మాలోక్యతాం తదఖిలం సుధియః కవీంద్రాః॥ యద్యస్తి వాఙ్మయమహార్ణవమంథనేచ్ఛా ప్రాప్తుం పదం ఫణిపతే ర్యది కౌతుకం వః। విశ్వప్రకాశ మనిశం త మిమం నిషేవ్య సంభావ్యతాం పరమశాబ్దికశేఖరశ్రీః॥

ఈనిఘంటువు 1111 వ సంవత్సరములో రచియింపఁబడెను. "రామానలవ్యోమరూపైశ్శకకాలే ఽభిలక్షితే। కోశం విశ్వప్రకాశాఖ్యం నిరమాచ్ఛ్రీమ

హేశ్వరః'' వైద్యశాస్త్రప్రవీణ్యము గలవాఁడ ననిగర్వితుఁడైన యీ గ్రంథకర్త సాహసాంకమహీపాలుని యాస్థానమందు వైద్యుఁడు- చరకసంహితావ్యాఖ్యాతయు-నగు హరిచంద్రుని వంశస్థుఁడు. వైద్యులకుటుంబములోఁ బుట్టినవాఁడు. శ్రీబ్రహ్మ యనువాని కుమారుఁడు. శ్రీకృష్ణుఁ డనువాని మనుమఁడు. సాహసాంకచరిత్ర మను గ్రంథమును వ్రాసిన వాఁడు. ఈవిషయమునే గ్రంథాదియం దిట్లు వ్రాసెను. "శ్రీసాహసాంకనృపతే రనవద్యవైద్య విద్యాతరంగపదమద్వయ మేవ బిభ్రత్। యశ్చంద్రచారుచరితో హరిచంద్రనామా స్వవ్యాఖ్యయా చరకతంత్ర మలంచకార॥ ఆసీ దసీమవసుధాధిపవందనీయే తస్యాన్వయే సకలవైద్యకళావతంసః। శక్రస్య దస్ర ఇవ గాధిపురాధిపస్య శ్రీకృష్ణ ఇ త్యమలకీర్తిలతావితానః॥ కృష్ణస్యచాజని సుతః స్మితపుండరీకషండాతపత్రపరభాగయశఃపరాగః। శ్రీబ్రహ్మ ఇత్యఖిలశాస్త్రముఖారవింద సోల్లాసలాసితరసార్ద్రసరస్వతీకః। తస్యాత్మజ స్సరసకైరవకాంతకీర్తి శ్రీమా న్మహేశ్వర ఇతి ప్రథితః కవీంద్రః। నిశ్శేషవాఙ్మయమహార్ణవపారదృశ్వా శబ్దాగమాంబురుహషండరవిర్బభూవ। యస్సాహసాంకచరితాది మహాప్రబంధ నిర్మాణనైపుణగుణాగతగౌరవశ్రీః। యో వైద్యకత్రయసరోజసరోజబంధు ర్బంధు స్సంతాం సుకవికైరవకాననేందుః॥

ఈవిశ్వప్రకాశము యొక్క కీర్తి దీని ప్రణయనకాలమందే సకలదిక్కులయందు వ్యాపించెను. 1159 లో నున్న బంగాళాదేశపు గ్రంథకర్త యగుసర్వానందుఁడు 1088-1170 లో జీవించిన ఘూర్జరదేశస్థుఁ డైన హేమచంద్రుఁడు నీవిశ్వప్రకాశమును దమ గ్రంథములలో నుదాహరించిరి. ఈవిశ్వప్రకాశకు గ్రంథకర్తయే యొకపరిశిష్టమును (Supplement) వ్రాసెను. దానిపేరు శబ్దభేదప్రకాశిక. అది శబ్దభేదము, బకారభేదము, ఊష్మభేదము, లింగభేదము ననినాలుగు నిర్దేశములుగా విభజింపఁబడియున్నది. 1598 లో జ్ఞానవిమలగణియనునొక జైనపండితుఁడు దాని కొకవ్యాఖ్యానమును వ్రాసెను.

### —: మంఖుని యనేకార్థకోశము :—

భాగురి, కాత్యుఁడు, హలాయుధుఁడు, హాగ్గుఁడు, అమరసింహుఁడు, శాశ్వతుఁడు, ధన్వంతరి వ్రాసిననిఘంటువుల నాధారముగాఁ జేసికొని మంఖుఁ డనేకార్థకోశ మను నొకనిఘంటువును వ్రాసెను. అతఁడు గ్రంథాదియం దిట్లు చెప్పుచున్నాఁడు:—

"భాగురికాత్యహలాయుధ వాచస్పతి వ్యాడి సింహ శాశ్వతాది కృతాన్ కోశా న్నిరీక్ష్య నిపుణం ధన్వంతరినిర్మితం నిఘంటుంచ" విశ్వప్రకాశవలె నిదియు నకారాదిక్రమముగా నున్న యంత్యాక్షరములతో నున్నయది. అవ్యయములఁ గొనసాగించుటయందు క్షకారమును వర్ణసమామ్నాయమునందుఁ బ్రత్యేకాక్షరముగాఁ జేయుటయందు విశ్వప్రకాశము ననుకరించుచున్నది కాని జాకారి (Zachari) పండితుఁడచ్చువేయించిన ప్రతిలో నధ్యాయములుగా విభజింపఁబడి యుండఁ లేదు. ఇందలిశ్లోకసంఖ్య 1007. మంఖటీకనుండి యెత్తివ్రాసిన కొన్ని భాగములు జాకారిపండితుఁడచ్చువేయించి ప్రకటించిన ప్రతిలో నున్నవి. మంఖునికోశమున కీ కవ్యాఖ్యానమును మంఖుఁడో లేక యతనిశిష్యుఁడో వ్రాసియుండవచ్చు నని తద్గ్రంథసంపాదకుఁడు తలంచుచున్నాఁడు. హేమచంద్రుని "యనేకార్థసంగ్రహము"నకు వ్రాసిన మహేంద్రసూరి వ్యాఖ్యానములో నామంఖటీక యుదాహరింపఁబడెను.

శ్రీకంఠచరిత్రమును వ్రాసిన మంఖుఁడు నితఁడు నొక్కఁడే యని సమర్థింపఁబడెను. 11:8—1149 సం॥ కాశ్మీరదేశము నేలిన జయసింహునికాలమం దుండెను. ఇతనికోశమునకుఁ గాశ్మీరదేశమందుఁ దప్ప మఱెచ్చటను విశేషవ్యాప్తి యున్నట్లు కానరాదు. హేమచంద్రుని శిష్యుఁడైన మహేంద్రసూరి యొక్కఁడే యితని నుదాహరించెను. కాశ్మీరదేశమునఁ బటహకలోనున్న నిఘంటువుల నన్నింటినిఁ జూచుట తటస్థింపలే దని పరితాపము నొందినక్షీరస్వామి యీమంఖకోశమునుఁ బొత్తిగా నెఱుఁగఁడు.

అజయపాలుఁడు, తారపాలుఁడు, దుర్గుఁడు, ధనంజయుఁడు, ధరణి, ధర్ముఁడు, ముని, రంతిదేవుఁడు, రభసపాలుఁడు, రుద్రుఁడు, విశ్వరూపుఁడు, వోపాలితుఁడు, శుభాంగుఁడు మొదలగు నిఘంటుకర్తలు రచించిన నామమాల నిగమాభిధానము మొదలగు నిఘంటువులు 11, 12 శతాబ్దములలో వ్రాయఁబడిన గ్రంథములలోఁ గానవచ్చుచున్నవి. అజయపాలుఁడు, ధనంజయుఁడు, ధరణి వ్రాసిననిఘంటువు లముద్రితములై తాళపత్రకోశములలో నున్నవి. అజయపాలుఁడు రచించిన యనేకార్థసంగ్రహము గణరత్నమహోదధిలో శర్వానందుని చేతను, కేశవస్వామి మొదలగువారిచేత నుదాహరింపఁబడినది. ఈయజయపాలుఁ డొకబౌద్ధుఁడు. ఈకోశమందు 1730 శబ్దము లున్నవి. ఇందులోని శబ్దము లనేకములు శాశ్వతనిఘంటువునుండి తీయఁబడినవి. ఇది యధ్యాయ

ములుగా విభజింపఁబడినది. ప్రత్యధ్యాయాంతమందు నవ్యయములు చెప్పఁబడినవి. దీనిలోఁగూడ క్షకారము ప్రత్యేకవర్ణముగా నిరూపింపఁబడినది.

—। తారపాలుఁడు. ।—

శర్వానందుఁడు, మేదినీకారుఁడు, రాయముకుటుఁడు నింక మఱికొందఱితని నుదాహరించిరి. ఈతని గ్రంథము వ్రాఁతప్రతిగా నైన నున్నట్లు తెలియదు. ప్రసిద్ధమైన శబ్దముల యప్రసిద్ధరూపాంతరముల కతఁడు ముఖ్యముగా నుదాహరింపఁబడుచున్నాఁడు. ఎట్లనఁగా; జలౌకాపి జలౌకస్స్యు ర్జలూకా జలజంతుకః। ఊష్మో ఘర్మే శ్రుణి శ్లేష్మాభేపుమా నూష్మా స్త్రియాం త్వపి ఇత్యదంతే తారపాలః.

—। దుర్గుఁడు. ।—

క్షీరస్వామి హేమచంద్రు లీదుర్గుని దమగ్రంథములయందు మిగులఁ బ్రశంసించిరి. క్షీరస్వామి అమరవ్యాఖ్యానములో నుదాహరించిన దుర్గునిశ్లోకములనుబట్టి చూడఁగా నితఁడు వ్రాసినకోశ మమరమువలె నున్నట్లు కాన్పించుచున్నది. ఇందులోఁ బర్యాయపదములు వేఱు నానార్థములు వేఱు. నానార్థపదము లంత్యాక్షరనియమముతోఁ జెప్పఁబడినవి. "దుర్గస్తు- సర్వజ్ఞభిషజౌ వైద్య స్తాత్త్వా కామశ్చ వ్యాచ్ఛయా। ఫలకశ్యాణయో ర్యవ్యం. (ఇతి క్షీరస్వామీ 212-1-14) కోశోఽ స్త్రీ కుట్మలే ఖడ్గపిధానేఽర్థౌఘదివ్యయోః। నాశః క్షయే తిరోధానే జీవితేశః ప్రియే యమే"ఇతి. దుర్గుఁడు ధాతుప్రలనివయమై శబ్దముల వ్యుత్పత్తులవిషయమై ప్రమాణముగా నెన్నఁకొనఁబడుచున్నాఁడు. ఎట్లనఁగా:— క్ష్వేడ్వ అవ్యక్తే శబ్దే ఇతి దుర్గః। ఇతిక్షీర 128-1-26" క్షీరస్వామీ పునః। "క్షణమేవ పరిత్వాక్షీణు ఇతి దుర్గః। క్షిణోతీ త్వాహ। క్షేమం రోగం జయతీతి క్షేమజః—క్షీర—(99-10-27) కాఫున కాతంత్రవ్యాకరణమునకు వ్యాఖ్యానము వ్రాసిన దుర్గసింహుఁడే యీదుర్గుఁడై యుండవచ్చును.

—। ధనంజయుని నామమాల. ।—

ద్వాదశకోశసంగ్రహములోఁ బ్రకటింపఁబడిన యీకోశ మిండియా ఆఫీసులో నున్నప్రతితో సరిగా నున్నది. ఇందులోని శ్లోకసంఖ్య రెండువందలని గ్రంథకర్తయే చెప్పుచున్నాఁడు. ఇది శబ్దసంకీర్ణరూపణము, శబ్దసంకీర్ణప్రరూపణము, శబ్దవిస్తీర్ణరూపణపరిచ్ఛేదము నని మూఁడుభాగములుగా విభజింపఁబడియున్నది. ఈధనంజయుఁ డొక దిగంబరజైనుఁడు. కర్ణాటదేశనివాసి.

ఇతఁడు ద్విసంధానకావ్య మను నొకకావ్యమునుగూడ వ్రాసెను దానిలోని శ్లోకములు గణరత్నమహోదధిలో నాలుగుస్థలములలో నుదాహరింపఁబడెను. పాఠకపండితుని మతానుసారముగా నీధనంజయునకు శ్రుతకీర్తి త్రైవిద్యుఁ డని మఱియొక పేరు గలదు. ఇతఁ డీద్విసంధానకావ్యమును 1123 తరువాత వ్రాసెను. ధనంజయునికోశము నొక్క శర్వానందుఁడు తప్ప మఱి యెవ్వరు నుదాహరింపలేదు. నామమాల యనుపేరుగల కోశములు మఱి మూఁ డీసందర్భమునఁ జెప్పవచ్చును. వానిలో నొకటి లోఁగడఁ గనఁబర్చినకాత్యుఁ డనువాఁడు వ్రాసినది. రెండవది ధనంజయునిది మూఁడవది యార్యావృత్తశ్లోకములలో వ్రాయఁబడినది. శర్వానందుఁడు దీనిని బలుమా ఱుదాహరించెను. "ఔదుంబరం చ తామ్ర మితి నామమాలాయాం ఆర్యాపాఠాదా"। ఇం కొకనామమాల శమరమాల యని పేరు.

—। ధరణిదాసుని అనేకార్థసారము. ।—

తఱచుగా నిది ధరణి యనియు ధరణికోశ మనియు వ్యవహరింపఁబడుచున్నది. అజయపాలుని కోశమందువలెనే దీనియందును "క్ష"కారము ప్రత్యేకవర్ణముగా నిర్దేశింపఁబడినది. ఈగ్రంథకర్తను శర్వానందుఁడు తనగ్రంథమందుఁ బలుమా ఱుదాహరించియుండుటచే 13 వ శతాబ్దప్రారంభముకంటె నివతలవాఁడై యుండఁడు.

ధర్మ్యుఁడు:—మేదినీకారుఁడు ప్రమాణముగా నెత్తుకొన్న వారిలో నొకఁడైన ధర్మ్యుఁడు శర్వానందునిచే నొకమా ఱుదాహరింపఁబడెను మఱి యొకచోట శర్వానందునిచేతను సంక్షిప్తసారమునకు వ్యాఖ్యానము వ్రాసిన గోయిచంద్రునిచేతను బలుమా ఱుదాహరింపఁబడిన ధర్మదాసుఁడు నీధర్మ్యుఁడు నొకఁడగునో కాఁడో నిశ్చయింపఁబడలేదు. నిగమాభిధానము లేక నిగమాఖ్యాభిధానమును శర్వానందుఁడును రాయముకుటుఁడును బలుమా ఱుదాహరించిరి. ఇది యమరకోశమువలెనే పర్యాయపదములతో ననేకార్థపదములతోఁ గూడియున్నది. దీనిగ్రంథకర్తపేరు తెలియదు. "తామరం ఘృతమర్ణశ్చ"ఇతి నిగమాఖ్యాభిధానమ్.

ముని:—అమరవ్యాఖ్యానములో క్షీరస్వామియు నభిధానచింతామణివ్యాఖ్యానములో హేమచంద్రుఁడును ప్రమాణముగా నెత్తిన ముని యనువాఁడు **Aufrecht, Borooah** పండితులు కాత్యుఁ డనియు ను, నామలిం

గానుశాసనోపోద్ఘాతములో ఓకాపండితుఁడు వ్యాఢి యనియు నభిప్రాయపడిరి. కాత్యుని గ్రంథమునుండియు వ్యాఢిగ్రంథమునుండియు నుదాహరింపఁబడినశ్లోకములవలన నీముని కాత్యుఁడన్నయంశము సంశయాస్పదమై యున్నది. ముని యని తలంపఁబడిన వ్యాఢి ప్రాచీనగ్రంథకర్త గావున క్షీరస్వామి యతనిశ్లోకముల నుదాహరించె నను సంగతి నాధారముగాఁ జేసికొని పుట్టినది మునివ్రాసినకోశము పర్యాయపదములతోఁ గూడినది.

రంతిదేవుఁడు:— రంతిదేవ్రని రంతికోశమును శారదానందుఁడు తన గ్రంథమందు రెండుసారు లుదాహరించెను. దీని నచ్చటచ్చటఁ దరువాత గ్రంథకర్త లుదాహరించిరి. ఇతఁ డమరునికంటెఁ బ్రాచీనుఁ డని తలంచుటకు సబబు లేదు. ఈనిఘంటువులోఁ గూడ నానార్థములుఁ బర్యాయపదములుం గలవు. నానార్థపదము లంత్యాక్షరనియమములతో నున్నవి "పిప్పలో బోధి రశ్వత్థ" ఇతి రంతిదేవః.

—। రభసపాలుఁడు లేక రభసుఁడు ।—

ఇతనిని శర్వానందుఁడు ను దరువాతి గ్రంథకర్తలు నుదాహరించిరి. అమరము II - 9-1-77 శ్లోకములకు క్షీరస్వామి వ్రాసినవ్యాఖ్యానములో రభసుని శ్లోక మొకటి యుదాహరింపఁబడిన దని Aufrecht పండితుఁడు చెప్పెను, గాని, యాశ్లోకము ఓకాపండితుఁడు ముద్రింపించిన ప్రతిలోఁ గాని తిరువాన్కూరు ప్రతిలోఁ గాని కానరాదు. అమరకోశమునకు రభసునికోశము మూల మని కోల్బ్రూక్‌పండితుఁడు విల్సన్పండితుఁడుఁ జెప్పిరి, గాని, యటుండి యిటుకావ్రట యే సత్యము. అనఁగా నమరకోశమే రభసకోశమునకు మూల మనుట సత్యము. అమరమునకు శర్వానందుఁడు వ్రాసిన వ్యాఖ్యానములో నుదాహరింపఁబడిన రభసునిశ్లోకములనుబట్టి చూడఁగా నమరశ్లోకములే రభసునికోశమందుఁ బూర్ణముగాఁ గానవచ్చుటయే గాక యాశ్లోకములకుఁ దానుమఱికొన్ని చేర్చుటచే నితఁ డమరునికిఁ దరువాతివాఁ డని సమర్థింపఁబడుచున్నది. ఎట్లనఁగా:—"మంత్రవ్యాఖ్యాకృదాచార్య ఆదేష్టా త్వధ్వరే వ్రతీ। యష్టాచ యజమానశ్చ ససోమవతిదీక్షితః" (అమర II-7-6-8) "మంత్ర వ్యాఖ్యాకృదాచార్య ఆదేష్టా త్వధ్వరే వ్రతీ। యష్టా చ యజమానశ్చ యాజకో దేవచారకః। దీక్షిత స్సోమపీతీ" (ఇవి శర్వానందుని యమరవ్యాఖ్యలో నుదాహరింపఁబడిన రభసుని శ్లోకములు) "కవికాతు ఖలీనో ఉస్త్రీ" (అమరం II

8-50) "కనీకాతు ఖలీనోఽస్త్రీ కవికం కర్షణీ త్యపి" (రభసశ్లోకము-సర్వా నందుని యమరవ్యాఖ్యలో) ఇందులోఁ గూడఁ బర్యాయపదములు నానార్థ ములు వేఱుగా నున్నవి. "ఇక్షుపక్షిభిదో ర్భ్యాష"ఇతి దంత్యాంత్యేషు రభసః. (రాయముకుటుని అమరవ్యాఖ్యానము) "వేష్టనే పరివేష స్స్యాద్భానో స్స విధు మండలే" ఇతి తాలవ్యాంతే రభసః॥

—। రుద్రునినిఘంటు ।—

రుద్రునినిఘంటులోని శ్లోకములను శర్వానందుఁడును మల్లినాథుఁడును మేదినీకారుఁడు నింక మఱికొందఱు తమవ్యాఖ్యానములయం దుదాహరిం చిరి. ఇందులో నున్నపదము లన్నియు నానార్థపదములే. "పత్త్రం పలాశం నా రక్తః శ్కటీ హరిత కింశుకే ఇతి తాలవ్యాంతే రుద్రః శండస్స్యా ద్వట్చరే జ్జాదికదంబే శండమస్త్రీయా" మితితాలవ్యాదా డాంతే రుద్రః"

—। విశ్వరూపుఁడు ।—

ఇతఁడు మహేశ్వరునిచేతను మేదినీకారునిచేతను ప్రమాణభూతుఁడు గాఁ బరిగ్రహింపఁబడినవాఁడు. అతనిగ్రంథమునుండి శ్లోకముల నెవ్వరు నుదాహరింపలేదు. శర్వానందుఁ డొక్కఁ డమరము II-2-19 శ్లోకముయొక్క వ్యాఖ్యానములో నొకవిశ్వరూపు నుదాహరించెను. అర్ధశ్లోకమును వచన ముచే వివరించుచు వ్యాఖ్యవ్రాసిన విశ్వరూపుఁడే యితఁ డని నిశ్చయముగాఁ జెప్పలేము. "తథాహి- దేశం కాలం తథా స్థానం సన్నివేశం తథైవచ ఇత్య త్ర విశ్వరూపేణ స్థానం పత్తనాదికం। తథైవ దిగ్విభాగపరిచ్ఛిన్నాని కియం త్యపి గృహాణి సమ్యఙ్నివిష్టాని సన్నివేశః ఇత్యుక్తం। ఇతఁడు తనగ్రంథముపైఁ దానే యొకవ్యాఖ్యానమును వ్రాసియుండవచ్చును.

—। పోపాలితుఁడు లేక పోపాలితసింహుఁడు ।—

హలాయుధుఁడు, మహేశ్వరుఁడు, మేదినీకారుఁడు నితనిని ప్రమాణ ముగా గ్రహించిరి. వ్యాఖ్యానములలో నితనిశ్లోకములు తఱచుగా నుదా హరింపఁబడెను. ఇతఁడు రచించిన కోశము లింగక్రమమున వ్రాయఁబడెను. కొంతమట్టు కీతనినిఘంటు వార్యావృత్తశ్లోకములలో నున్నది. "వల్మీకః పటల ప్రాంత ఇతి పుంస్కాండే పోపాలితః" ఇతనిని గొందఱు గోపాలితుఁ డని వ్యవ హరించుచున్నారు. "గరుత్పక్షే నరా చ్ఛదే" ఇతిక్లీబకాండే పోపాలితః. "వాపి కషాయస్తువర ఇతి ప్రాప్వాది రపి పోపాలితే నోక్తః। అన్యథా ఆర్యా భంగః॥

### —। శుభాంగుఁడు లేక శుభాంకుఁడు ।—

ఇతనిని మహేశ్వరుఁడు మేదినీకారుఁడు ప్రమాణముగా గ్రహించిరి. ఇతనికోశమునుండి యెవ్వరు శ్లోకముల నుదాహరించియుండలేదు. శర్వానందుఁ డీతని శ్లోకములను మూఁడింటి నుదాహరించెను. ఇతఁడు వ్రాసినకోశమున కుత్పలమాలిని యని పేరు. సంక్షిప్తసారమునకు వ్రాయఁబడిన జుమరానందివృత్తిలో నుదాహరింపఁబడిన "క్రోడా దారా తథా హారా త్రయ ఏతే యథాక్రమమ్। క్రోడే దారేషు హారేచ ప్రకీర్తితా మనీషిభిః। ఇత్యుత్పలమాలినీ" అనుశ్లోకము శర్వానందుఁడు, అమరము II-6-6 శ్లోకవ్యాఖ్యానమందు శుభాంగుని దని చెప్పెను

### —। హేమచంద్రుఁడు ।—

1088—1175 సంవత్సరములలో జీవించిన జైనసన్న్యాసి "కలికాలసర్వజ్ఞుఁ"డను బిరుదమును వహించినవాఁడు నగు హేమచంద్రుఁడు జయసింహకుమారపాలుని కాలమందు జీవించెను. ఇతఁ డభిధానచింతామణి, అనేకార్థసంగ్రహము, నిఘంటుశేషము, దేశినామమాల యను నాలుగుగ్రంథములను వ్రాసెను. వీనిలో మొదటిది పర్యాయపదములతోఁ గూడినయది. రెండవదానిలో నానార్థపదములు, మూఁడవదానిలో వృక్షవాచకపదములును గలవు. నాల్గవది ప్రాకృతనిఘంటు.

అభిధానచింతామణి—ఇది ౧ దేవాధిదేవకాండము, ౨ దేవకాండము, 3 మర్త్యకాండము, ౪ భూమికాండము, లేక తిర్యక్కాండము, ౫ నారకకాండము, ౬ సామాన్యకాండము నని యాఱుకాండములుగా విభజింపఁబడినది. మొదటికాండములో జైనదేవతల పేరులు, జైనమతపరిభాషలు, రెండవకాండములో బ్రాహ్మణదేవతాపదములు, బౌద్ధదేవతానామములు, వానితో సంబంధించిన పారిభాషికపదములు, మూఁడవకాండములో మర్త్యనామములు, నాల్గవదానిలోఁ దిర్యగ్జంతునామములు, నయిదవకాండములోఁ బాతాళమందున్నవాని పేర్లు, నాఱవకాండములో భావబోధకపదములు, విశేషణములు, నవ్యయములుఁ బ్రతిపాదింపఁబడినవి. రూఢియౌగికమిశ్రశబ్దములవర్ణనతోను సమానపదముల యవయవములలో నెద్ది ప్రధానమో యెద్ది యప్రధానమో యను చర్చలతోను గ్రంథ మారంభ మగుచున్నది. ఎట్లనఁగాః—"ప్రణిపత్యార్హత స్సిద్ధ సాంగశబ్దానుశాసనం। రూఢయౌగికమిశ్రాణాం నామ్నాం మాలాం

తనోమ్యాహం। వ్యుత్పత్తి రహితాః శబ్దా రూఢా ఆఖండలాదయః। యోగోన్వయ స్సతుగుణక్రియా సంబంధసంభవః। గుణతో నీలకంఠాద్యాః క్రియాతస్స్రష్టృసన్నిభాః॥"

లింగముల కీగ్రంథకర్త వ్రాసిన లింగానుశాసనమును జూచుకొనవలయును. ఇందు నానావిధవృత్తములతోఁ గూడిన శ్లోకములు 1542 కలవు.

అభిధానచింతామణికి హేమచంద్రుఁడు వ్రాసిన వ్యాఖ్యానములో 80 మంది గ్రంథకర్తల గ్రంథములకంటె హెచ్చుగా నుదాహరించెను వానిలో ముప్పదినిఘంటువులు వానిలో నాలుగు ముఖ్యములు. వాసుకి, వ్యాఢి, ధనపాలుఁడు, వాచస్పతి. తక్కిన వారిలో కాత్యుఁడు, అమరుఁడు, దుర్గాదాసుఁడు, భాగురి, భోజుఁడు, శాశ్వతుఁడు, హలాయుధుఁడు, మాలాకారుఁడు, యాదవుఁడు వ్రాసినగ్రంథములనుండి శ్లోకములు నుదాహరించెను. యశోవిజయజైనగ్రంథమాలలోఁ బ్రచురింపఁబడిన యీవ్యాఖ్యానముతో నీగ్రంథకర్త వ్రాసిన శేషసంగ్రహము కూడఁ గానవచ్చుచున్నది 1611 సం॥రములో యోధపురమును బాలించిన సూర్యసింహుఁ డనురాజు కాలమందున్న వాచనాచార్యవాది శ్రీవల్లభుఁ డనువాఁడు వ్రాసినసారోద్ధార మనెడు మఱియొక వ్యాఖ్యానము కలదు. 1630 లో దేవసంగ్రహగణి యను వాఁడు వ్యుత్పత్తిరత్నాకర మను మఱియొక వ్యాఖ్యానమును వ్రాసెను. 15 వ శతాబ్దద్వితీయభాగ మందున్న శుభశీలగణి యనువాఁడు వ్రాసిన పంచవర్గనామసంగ్రహము, 1556-1605 లో అక్బరుచక్రవర్తికాలములో జీవించిన భానుచంద్రగణి యనువాఁడు వ్రాసిన వివిక్తనామసంగ్రహము, 17 వ శతాబ్దప్రారంభమందు సాధుసుందరగణి యనువాఁడు వ్రాసిన శబ్దరత్నాకరము, జినదేవమునీశ్వరుఁడు వ్రాసిన అభిధానచింతామణి, శిలోంఛము మొదలగునవి అభిధానచింతామణి నాధారముగాఁ జేసికొని పుట్టినగ్రంథములు.

1829 శ్లోకములు గల అనేకార్థసంగ్రహము కాండములుగా విభజింపఁబడియున్నది. అవ్యయములను బ్రతిపాదించు మఱియొక కాండము దానికిఁ జేర్పఁబడినది. ప్రతికాండములోను శబ్దము లకారాదిక్రమముగాను, అంత్యాక్షరక్రమముగాను వ్రాయఁబడినవి. లింగములు చెప్పఁబడలేదు. అనేకార్థకైరవాకరకౌముది యనుపేరుగల యొకవ్యాఖ్యానము హేమచంద్రుని శిష్యుఁడగు మహేంద్రసూరి యనువానిచే రచియింపఁబడినది. "శ్రీహేమసూరిశిష్యేణ

శ్రీమన్మహేంద్రసూరిణా భక్తినిష్ఠేన టీకేయం తన్నామ్నైవ ప్రతిష్ఠితా |" ఈ వ్యాఖ్యానమందుఁ బ్రమాణముగా శబ్దప్రకాశము, శాశ్వతుఁడు, రభసుఁడు, అమరుఁడు, మంఖుఁడు, హలుగ్గుఁడు, వ్యాడి, ధనపాలుఁడు, భాగురి, వాచస్పతి, యాదవుఁడు, ధన్వంతరినిఘంటువు నుదాహరింపఁబడెను.

## —॥ కేశవస్వామి నానార్థార్ణవసంక్షేపము. ॥—

ఇది నానార్థపదనిఘంటువు ఇందలిశ్లోకసంఖ్య యయిదువేలు నెనిమిదివందలు. ఇదియాఱుకాండములుగా విభజింపఁబడినది స్త్రీలింగము, పుంలింగము, నపుంసకలింగము, వాచ్యలింగము, నానాలింగము నని యయిదువిధములైన లింగములను బట్టి ప్రతికాండ మయిదధ్యాయములుగా విభజింపఁబడియున్నది. ప్రత్యధ్యాయమందుఁ బదములకారాదిక్రమముగాఁ జెప్పఁబడినవి. ఈలక్షణము లన్నియు వైజయంతీనిఘంటువులోఁ గూడ నున్నవి. ఈకోశమందు ముఖ్యముగా గుర్తింపఁదగినలక్షణ మేమనఁగాఁ బ్రమాణముగా నుదాహరింపఁబడిన గ్రంథకర్తలపేళ్లు వారివాక్యములు గ్రంథమందే చెప్పఁబడియున్నవి. సుమారు ముప్పదిమంది గ్రంథకర్తలు ప్రమాణముగా నుదాహరింపఁబడిరి. వీరు వాఙ్మయ మంతటితో సంబంధించియున్న వారు వా రెవ్వ రనఁగా:- నిఘంటుకర్తలు, వైయాకరణులు, కవులు, వేదపండితులు, ఛందశ్శాస్త్రకర్తలు వేదములు మొదలగునవి అజయుఁడు, అమరదత్తుఁడు, అమరసింహుఁడు, భాగవృత్తి, భాగురి, భట్టి, భోజరాజు, ధనంజయుఁడు, హలాయుధుఁడు, హర్షనంది, జయాదిత్యుఁడు, కాత్యుఁడు, క్షీరస్వామి, మాధవాచార్యుఁడు, మాఘుఁడు, నిరుక్తము, పింగళుఁడు, రభసుఁడు, సజ్జనుఁడు, శాకటాయనుఁడు, శాశ్వతుఁడు. స్కందస్వామి, సుశ్రుతుఁడు, వాక్పతి, వరరుచి, మొదలగుగ్రంథకర్తలు పూర్వోక్తము లైనశాస్త్రములను రచించినవారు

గ్రంథాదియందుఁ జెప్పఁబడిన కులోత్తుంగచోళుని కుమారుఁ డైన రాజరాజుచేఁ బోషింపఁబడినవాఁడు కావున నారాజు కాలమునుబట్టి యీకేశవునికాలము కూడఁ దెలియఁబడుచున్నది ఒకరాజు 12 వ శతాబ్దములోను మఱియొకరాజు 13 వ శతాబ్దములోను బరిపాలించుచున్నట్లు గ్రంథాదియందు వర్ణింపఁబడియున్నది. కేశవుఁడు వీరిలో నొకరిపరిపాలనములో నుండవచ్చును. మల్లినాథుఁడు రఘువంశవ్యాఖ్యానమందు నతనికంటె ముందువాఁడైన అరుణాచలనాథుఁడు కుమారసంభవవ్యాఖ్యానమందు నీకేశవుని శ్లోకముల నుదాహరించిరి.

—। మేదినీకారుని నానార్థశబ్దకోశము. ।—

తఱచుగా దీనికి మేదినీకోశ మని వ్యవహారము. ఇది సర్వార్థముల విశ్వప్రకాశము ననుకరించుచున్నది. ఈ రెండింటికి ముఖ్యమైన భేద మేమనఁగా నంత్యాక్షరనియమముతో నేర్పరుపఁబడిన శబ్దసంఘములలోని పదము లకారాదిగాఁ జెప్పఁబడినవి. లింగములను దెలుపు స్త్రీ పుమాన్ మొదలగుశబ్దములుకూడ శ్లోకములలో నున్నవి. ఆఫ్రెక్టుపండితుఁడు, మేదినీకారుఁడు విశ్వప్రకాశము నుదాహరించెను దూషించె నని వ్రాసెను.

గ్రంథాంతశ్లోకమందు మేదినీకారుఁడు తనతండ్రిపేరు ప్రాణకరుఁ డనియు, నాలువందలశ్లోకములతోఁ గూడిన యొకనీతిశాస్త్రమును దాను రచించితి ననియుఁ జెప్పెను. "పత్కృతగాథాకోశప్రణయనవిఖ్యాతకౌశలే నా యం। మేదినికరేణ కోశః ప్రాణకరసూనునా విరచితః" విశ్వప్రకాశము బహుదోషములు కలది యైనను మేదినీకోశమునకు మూలగ్రంథము. రాయముకుటుఁడు దీనిలోనిశ్లోకముల నుదాహరించెను. ఈ రెండాధారములనుబట్టి మేదినీకారుఁడు పదునాల్గవశతాబ్దమందు జీవించియుండవచ్చు నని తలంపఁబడుచున్నాఁడు గాని యంతకంటెముందువాఁడై యుండవచ్చును. గ్రంథాంతమందుఁ జెప్పఁబడిన ప్రమాణభూతులైన గ్రంథకర్తలు శర్వానందునిచేతను దక్షిన ప్రాచీనగ్రంథకర్తలచేతను బరామర్శింపఁబడిరి, గావున, 1159 కంటె ముందు జీవించినవారై యుందురు. 1375 లో వృషోదరాదివృత్తిని వ్రాసిన పద్మనాభదత్తుఁడు తాను రచియించిన భూరిప్రయోగమందు మేదినికారుని శ్లోకముల నుదాహరించెను. "శాకే శైలనవాదిత్యే చైత్రే మాసి రవేః స్థితౌ ద్విజేన పద్మనాభేన భాషాసూత్ర మిదం కృతం"। మాఘము ద్వితీయసర్గములో 65 శ్లోకమును "యజతాం పాండవ స్స్వర్గ మవ త్వింద్ర స్తపత్వనః। వయం హనామ ద్విషద స్సర్వస్స్వార్థం సమీహతే" అను శ్లోకముయొక్క ప్రామాణ్యమును శంకించుటకు సబబులేదు. జాకారిపండితుఁ డచ్చుపెయించిన మంఖటీకలో మేదినీకారుని శ్లోక మొకటి యుదాహరింపఁబడియున్నది. అది సత్యమైనయెడల మేదినీకారుని కాలము 12 వ శతాబ్దముకంటె వెనుకకు జరుపవలసియుండును. ఏల యనఁగా నామంఖటీక ప్రాయికముగాఁ బండ్రెండవ శతాబ్దము కొనను వ్రాయఁబడియుండును. గ్రంథాంతశ్లోకములయందుఁ జెప్పఁబడిన మాధవుఁడు పర్యాయరత్నమాలను రచించిన మాధవకారుఁడై యుండవ

చ్చును. బుక్కరాయ హరిహరరాజులకు మంత్రియైన సాయణమాధవుఁడు కాఁడు. Sir, Dr. R. G. భండార్కరు చెప్పినట్లు మేదినీకారునికిఁ దరువాతఁ బుట్టిన నిఘంటువులు లోఁగడఁ జెప్పినవానివలె నంతప్రమాణములు కావు. వాని లోని శ్లోకముల నెవ్వరును దమగ్రంథములయం దుదాహరింపలేదు.

1. శబ్దరత్నప్రదీపము.

ఇం దయిదు కాండములు కలవు. గణధరసార్థశతకవృత్తిలో సుమతిగణి దీనిశ్లోకములను బలుమా రుదాహరించెను. కల్యాణమల్లుఁడు వ్రాసిన శబ్ద రత్నదీపమే యిది యన్నట్లు కానవచ్చుచున్నది.

2. పంచవర్గపరిహారనామమాల

అను నామాంతరముగల అపవర్గనామమాలను రచించిన గ్రంథకర్త జినవల్లభుని సేవకుఁడ ననియు జినప్రియునికి శిష్యుఁడ ననియు గ్రంథమందు వ్రాసికొన్నాఁడు. ఇతఁడు 12 వ శతాబ్దమువాఁడు.

3. మహీపుని శబ్దరత్నాకరము.

ఇది 1374 లో రచియింపఁబడినది. ఇందులోఁ బర్యాయపదసంఘము కంటె నానార్థపదములు హెచ్చుగా నున్నవి.

4. పద్మనాభదత్తుని భూరిప్రయోగము.

దీనిలో బర్యాయపదములు తక్కువ-నానార్థపదములు హెచ్చు. ఈగ్రంథకర్త 1375 లో పృషోదరాదివృత్తిని వ్రాసెను.

5. రామేశ్వరశర్మ వ్రాసిన శబ్దమాల.

ఇది భూరిప్రయోగమువంటిది. గ్రంథకర్త కాలము తెలియదు.

6. ఇరుగపదండనాథుని నానార్థరత్నమాల.

ఈగ్రంథకర్త పదునాల్గవశతాబ్దములో విజయనగరము నేలిన రెండవ హరిహరునికాలములో నుండెను.

7. జటాధరుని అభిధానతంత్రము.

ఇది నానార్థపదములతోను బర్యాయపదములతోను గూడిన యొక నిఘంటువు. విశేషములతోఁ గూర్పఁబడిన అమరశ్లోకములే యిందులో వ్రాయఁబడినవి. ఈగ్రంథకర్త వంగదేశములో (Bengal) నున్న శట్టగ్రామము (Chittagong) లో నివసించెను. ఇతఁడు రాయముకుటునికంటెఁ బ్రాచీనుఁ డని Aufrecht పండితుఁడు చెప్పుచున్నాఁడు.

8. దుర్గసింహుని నానార్థధ్వనిమంజరి.

ఇందులో నానార్థప్రతిపాదకము లైనపదములతోఁ గూడిన శ్లోకము లున్నవి. రుద్రుని, గంగాధరుని, ధరణిని, రత్నకోశమును నీగ్రంథకర్త చెప్పుచున్నాఁడు. 16 వశతాబ్దములో నున్నరఘునందనుఁ డితనిశ్లోకముల నుదాహరించెను. కాశ్మీరదేశస్థుఁ డైన మహాక్షపణకుఁ డనువాఁడు వ్రాసిన యీ పేరు గలమఱియొకగ్రంథములో శ్లోకాధికారము, అర్ధశ్లోకాధికారము, పదాధికారము నని మూఁడుభాగము లున్నవి. వీనిలో మొదటిభాగములోనిశ్లోకము లన్నియు దుర్గసింహుని నానార్థధ్వనిమంజరిలోనివే. ఈరెండుగ్రంథములను ప్రాచీనవ్యాఖ్యాత లెవ్వరు నుదాహరింపలేదు.

9. రూపచంద్రుని రూపమంజరీనామమాల.

ఇది 1588 లో వ్రాయఁబడెను. ఆకాలమందే, అక్బరుచక్రవర్తి పరిపాలనములోఁ బుండరీకవిట్ఠలుఁడు శబ్దబోధనామమాలను రచించెను.

10. శారదీయాఖ్యనామమాల.

హర్షకీర్తి యనువాఁడు 16 వ శతాబ్దములో రచించెను.

11. వామనభట్టబాణుని శబ్దరత్నాకరము.

ఇది మూఁడుకాండముల గ్రంథము. ప్రతికాండము, నధ్యాయములుగా విభజింపఁబడినది. నానార్థపదములు నవ్యయములుఁ గూన నున్నవి. అప్పయదీక్షితుఁడు తాను వ్రాసిన నామసంగ్రహమాలలో నుదాహరింపఁబడిన గ్రంథ మిదియే యని Dr. Stein పండితుఁడు చెప్పుచున్నాఁడు. కాని వామనభట్టబాణుఁడు 15 వశతాబ్దమం దున్నవాఁడు.

12. అప్పయదీక్షితుని నామసంగ్రహమాల.

ఇది వ్యాఖ్యానముతోఁగూడిన యొక పర్యాయపదనిఘంటువు. దీని వ్యాఖ్యానమందుఁ బ్రాచీనకోశములనుండి శ్లోకములు విస్తారముగా నుదాహరింపఁబడినవి.

13. సహజకీర్తినామకోశము.

ఇది యాఱుకాండములుగా విభజింపఁబడినది లింగములను నిర్ణయించు సూత్రము లిందుఁ గలవు. ఈగ్రంథకర్త లోద్రపురమం దున్న పార్శ్వజినుని స్తుతించుచు 1627 సం॥ లో నొక కావ్యమును రచించెను.

14. వేణీదత్తుని పంచతత్త్వప్రకాశిక ఇది 1644 సం॥లో వ్రాయఁబడినది.

15. కేశవుని కల్పద్రుమకోశము. ఇది యతివిస్తీర్ణమైన పర్యాయపదకోశము. ఇందలి శ్లోకసంఖ్య నాలుగువేలు. ఇందులోఁ బర్యాయపదము లతివిస్తారముగా నున్నవి. భూపర్యాయము లఱువదినాలుగు. అగ్నికి నూటపదునాలుగు పేళ్లు ఇది భూమిభువస్స్వర్గకాండము లని మూఁడుస్కంధములుగా విభజింపఁబడినది ప్రతిస్కంధములోను ప్రకాండము లని విభాగములు కలవు లింగముల దెలియఁజేయుటకుఁ గొన్ని గుఱుతులు వాడుక చేయఁబడినవి. పర్యాయపదముల సమూహమును శక్యమైనంత సంపూర్ణమైనదిగాఁ జేయుట కేదైన నొక సమాసములోని యొకపదము దానిపర్యాయముచేఁ జెప్పఁబడినపుడు దాని మామూలు రూపముతోఁ జెప్పఁబడదు. దానికి ముందుఁగాని వెనుక గాని యొకపర్యాయపదము చేర్పఁబడును ఎట్లనఁగా:—"పశ్వార్థాద్రథపర్యాయ ఈశార్థో గణవిఘ్నయోః। మూషవాహన పర్యాయో హస్తినోఽర్థాన్ముఖార్థకః అబ్ధిపర్యాయవస్త్రార్థా" ఈరీతి కొంచెము చిక్కుగా నున్నను నుపయోగకరమైనది. సమాసములో నేభాగములు స్థిరమైనవో యెవ్వి యారోపితములో యవి చూపింపఁబడును. గ్రంథారంభమందు-కాత్యుఁడు, వాచస్పతి, వ్యాఢి, భాగురి, అమరుఁడు, అమరమంగళుఁడు, సాహసాంకుఁడు, మహేశుఁడు, జినుఁడు మొదలగువారిగ్రంథముల నవలోకించి దీనిని రచించితి నని గ్రంథకర్త చెప్పుచున్నాఁడు. "కాత్యవాచస్పతివ్యాఢి భాగుర్యమరమంగళాః। సాహసాంకమహేశాద్యా విజయంతే జినాంతిమాః। సమాలోక్య మతాన్యేషాం కల్పద్రుమరఖిలార్థదః। క్రియతే కేశవేనాయం నామప్రకృతిబోధనః॥"

కలియుగాబ్దములు 4761 అతీతములుకాఁగా సంవత్ 1716 నకు సమానమైన క్రీస్తుశకము 1660 లో నీగ్రంథము రచింపఁబడినది. కావున మల్లినాథుఁడు గాని దినకరుఁడు గాని తమవ్యాఖ్యానములయందు దీతని నిఘంటుశ్లోకముల నుదాహరించి యుండుట కవకాశము లేదు. ఇదిగాక "ఆమోదవాసితచలాధరపల్లవేషు నిద్రాకషాయితవిపాటలలోచనేషు। వ్యామృష్టపత్రలతికేషు విలాసినీనాం శోభాం బబన్ధ వదనేషు మదావశేషః॥ (కిరాతార్జు-9స-77 శ్లో॥ వ్యాఖ్యానములో మల్లినాథుఁడు "కషాయస్తువరే న స్త్రీ నిర్యాసే రంజకాదికే। సురభావపటౌ రక్తే సుందరే లవణేపి చ" ఇతి కేశవః అని వ్రాసినాఁడు. కషాయశబ్దము నానార్థము కావున నీశ్లోకము వేఱుగా నుండుటవలన నీకేశవనిఘంటువులోనిది కాదు. కేశవస్వామి వ్రాసిననానార్థార్ణవసంక్షేపములోనిదై యుండవచ్చును. ఇతఁడు మూఁడవకేశవుఁడై యుండును.

16 మధురేశవిద్యాలంకారుని శబ్దరత్నావళి.

ఇతఁడు 1666 సం॥లో నమరకోశమునకు సారసుందరి యను నొకవ్యాఖ్యానమును వ్రాసెను ఇదియు నమరకోశమువలె నున్నది ఇందు నానార్థవర్గ కలదు.

17. విశ్వనాథుని కోశకల్పతరువు.

ఇతనితండ్రిపేరు నారాయణుఁడు ఈకోశమందు, పర్యాయపదములు నానార్థములుం గూడఁ గలవు మహేశ్వరహెంసుమేదినీకారులను మఱికొందఱను నిఘంటుకర్తలను గ్రంథాదియందుఁ జెప్పుచున్నాఁడు.

18 సుజనుని నానార్థపదపేటిక శబ్దలింగార్థచంద్రిక.

ఈరెండును నానార్థనిఘంటువులే-వీనిలో మొదటిది—అంత్యాక్షరనియమముతోఁ గూడినది రెండవది—ఏకలింగశబ్దములు, ద్విలింగశబ్దములు, త్రిలింగశబ్దములు నని మూఁడుకాండములుగా విభజింపఁబడినది.

19 విద్యాహంసీరమిశ్రుని ౧ పర్యాయపదమంజరి, ౨ శబ్దశబ్దార్థమంజూష.

వీనిలో మొదటిదిపర్యాయపదములతోఁ గూడిన మూఁడుగుచ్ఛములు గలది. రెండవదానిలోఁ బర్యాయపదములు నానార్థములుఁ గూడఁగలవు.

20 మహేశ్వరుని పర్యాయరత్నమాల.

ఇది మూఁడు పరిచ్ఛేదములతో గూడిన పర్యాయపదనిఘంటువు.

21. ధనంజయభట్టాచార్యుని పర్యాయశబ్దరత్నాకరము.

ఇది మూఁడుతరంగములుగా విభజింపఁబడినది. గ్రంథాదియందు శబ్దేందుశేఖరమును జేర్చెను.

22. సారస్వతమిశ్రుని విశ్వమేదిని.

ఇతఁడు మహాదేవుని కుమారుఁడు. ఇందు నానార్థపర్యాయావ్యయపదములను బ్రతిపాదించు మూఁడుకాండములు గలవు. ఈగ్రంథకర్త హేమమేదిని యనుమఱియొకగ్రంథమును వ్రాసిన ట్లిందులోఁ జెప్పియున్నాఁడు.

23. విశ్వకవి—విశ్వనిఘంటువు.

ఇది మూఁడుసర్గలతోఁ గూడిన యొక నానార్థనిఘంటువు.

24 సంస్కృతపర్యాయపదపట్టిక.

ఇది 1786—1833 సంవత్సరములమధ్యమున Athenian Demetrious Galonos అను వానిచే, కాశీలో నొకబ్రాహ్మణపండితునిచేఁ గూర్పింపఁబడి

నది. దీనిలోఁ బర్యాయపదములసంఖ్య యిరువదియొకవేలు.

25. రాజా రాధాకాంతదేవుని శబ్దకల్పద్రుమము.

ఇది 1828—1858 సం॥ర మధ్యమునఁ బ్రకటింపఁబడినది. అకారాదిగా చేర్పఁబడిన సంస్కృతనిఘంటువులలో (Dictionary) నిది మొదటిది. ఇందులో వాఙ్మయము యొక్క సర్వశాఖలనుండి గ్రంథభాగము లెత్తివ్రాయఁబడినవి. నిఘంటువులలో జెప్పఁబడని ధాతువు లిందులోఁ జెప్పఁబడినవి. కాని వైదికపదములు చేర్పఁబడ లేదు.

26. సుఖానందనాథుని శబ్దార్థచింతామణి.

ఇది ఆగ్రాలో నాలుగుసంపుటములుగా 1864-1885 సం॥రములలోఁ గూర్పఁబడినది. ఇదియు శబ్దకల్పద్రుమమువంటి నిఘంటువే.

27. తారానాథతర్కవాచస్పతి. 1873—1884 సంవత్సరములలో వ్రాసిన వాచస్పత్యము దీనిలో వైదికపదములు చేర్పఁబడినవి.

28. Roth, Bothlink పండితు లుభయులుఁ గలసి రష్యాదేశములో నున్న సెంటుపీటర్సుబర్గులో వ్రాసిన పెద్దవైదికనిఘంటువు.

ఇట్లు నానార్థపదనిఘంటువులయొక్కయుఁ బర్యాయపదనిఘంటువులయొక్కయు వృత్తాంతము సంగ్రహముగాఁ దెలుపఁబడినది. ఇవి గాక ప్రత్యేకముగా విశేషవిషయములను తెలుపు మఱి కొన్నినిఘంటువులు కలవు. వానిలో ముఖ్యమైన వీదిగువను వ్రాయఁబడుచున్నవి.

ఈనిఘంటువు లేకాక్షరపదములయర్థమును దెలుపునవి. వర్ణముల రహస్యార్థములను దెలుపు తంత్రవాఙ్మయమునందలి మాతృకాకోశములను బోలి యున్నవి. ఈతరగతిలో ముఖ్యమైనవి యీదిగువఁ జెప్పఁబడుచున్నవి.

I 1. పురుషోత్తమదేవుని ఏకాక్షరకోశము.

ఇది ద్వాదశకోశసంగ్రహములోనిది. అభిధానసంగ్రహప్రథమసంపుటములో ముద్రితమయ్యెను.

2. ఏకాక్షరాభిధానము లేక ఐంద్రనిఘంటువు. దీనిని వరరుచివ్రాసెనని వాడుక కలదు.

3. విశ్వశంభుని ఏకాక్షరనూతననామమాల. ఇది 1867 సం॥లో కరాచీలో సంస్కృతకోశసముచ్చయమందు ముద్రింపఁబడినది. వల్లభగణియను జైనపండితుఁ డీతనిని ప్రమాణముగా నుదాహరించెను.

4. పదునాల్గవశతాబ్దముయొక్క ప్రథమభాగమం దున్నసుధాకలశుఁడేకాక్షరనామమాలను వ్రాసెను.

5. 1350 లో నున్న హరిహరరాజునకు మంత్రియు మాయణునికుమారుఁడు నైన మాధవుఁడు, ఏకాక్షరరత్నమాలను వ్రాసెను. ఇది స్వరకాండ, వ్యంజనకాండ, సంయుక్తకాండ యని మూఁడుకాండలుగా విభజింపఁబడినది,

6. పదునాలవశతాబ్దమం దున్న భరతసేనుఁడు వ్రాసిన ఏకవర్ణార్థసంగ్రహము.

7. ద్వాదశకోశసంగ్రహములో ముద్రితమైన మాతృకానిఘంటువు.

8. యదునందనభట్టుని వర్ణాభిధానము. మాతృకాకోశములలోని వని చెప్పవచ్చును.

## II. అవ్యయకోశములు.

1. ద్వాదశకోశసంగ్రహములోఁ బ్రచురింపఁబడిన మహాదేవకృతమైన అవ్యయకోశము.

2. జయభట్టారకుఁడు వ్రాసిన అవ్యయార్ణవము. ఈరెండు నీతరగతిలోనివియే.

## III. శబ్దలక్షణనిఘంటువులు.

ఈనిఘంటువు లొక శబ్దమునకుఁ గల వివిధరూపములను బ్రతిపాదించునవి. వీనిలో ముఖ్యమైన వెవ్వి యనఁగా:—

1. మహేశ్వరుని శబ్దభేదప్రకాశము.

2. వర్ణదేశన.

3. పురుషోత్తమదేవుని ద్విరూపకోశము. ఇది, అభిధానసంగ్రహములో ముద్రితమైనది.

4. నైషధీయచరిత్రమును వ్రాసిన శ్రీహర్షుని ద్విరూపకోశము.

5. గదసింహుని ఊష్మవివేకము. ఇది 1890 లో దర్భంగాలోఁ బ్రచురింపఁబడినది. ఇందలి శ్లోకసంఖ్య 112.

6. భట్టోజీదీక్షితుని శబ్దభేదప్రకాశిక.

7. భరతసేనుని ద్విరూపధ్వనిసంగ్రహము.

8. బిల్హణకవి త్రిరూపకోశము.

9. సాధుసుందరగణివ్రాసిన శ్రీశబ్దరత్నాకరము. దీనిశ్లోకసంఖ్య సఖ్య

అభిధానచింతామణి క్రమము ననుసరించి యున్నది. ఈగ్రంథకర్త 1634 లో ధాతురత్నాకర మనుమఱియొక గ్రంథమును వ్రాసెను.

10. కృష్ణకవి వైభాషికకోశము. ఈగ్రంథకర్త తండ్రిపేరు లక్ష్మణరాజు, తల్లి మల్లిక. ఇందలి శ్లోకసంఖ్య. 1111. ఇందులోఁ బదునొకండు సర్గలు గలవు. 1768 లో నీకోశము వ్రాయఁబడినది. దీనికి గ్రంథకర్తయే యొకవ్యాఖ్యానమును వ్రాసెను.

11. త్ర్యంబకమిశ్రుని విశేషామృతము.

12. సరిద్వల్లభమిశ్రునిసరస్వతీవిలాసము.

IV. ఉణాదికోశములు.

ఉణాదిప్రత్యయములతోఁ గూడినశబ్దముల నిఘంటువులు. ఈదిగువ వ్రాయఁబడినవి వీనిలో ముఖ్యములు.

1 18 వశతాబ్దారంభమం దున్నశివరాముఁడు లక్ష్మీనివాసాభిధానకోశమును వ్రాసెను. ఇది మట్కో-శసంగ్రహములోఁ బ్రకటింపఁ బడినది.

2. రామశర్మ ఉణాదికోశము.

3. 15 వ శతాబ్దము ద్వితీయభాగమం దున్నశుభశీలగణి వ్రాసినఉణాదినామమాల.

4. రామగోవిందుని శబ్దాబ్ధితరి.

5. నిమళయోగీంద్రుఁడు వ్రాసిన తరళ యనువ్యాఖ్యానముతోఁ గూడిన నానార్థశబ్దరత్నకోశము.

V. ఓషధినిఘంటువులు.

వీనిలోఁ బర్యాయపదము లు, ఓషధులు, వృక్షములు, జంతువులు, లోహములు, ఆహారముగాఁ గాని యౌషధముగాఁ గాని యుపయోగింపఁబడు వస్తువులు ప్రతిపాదింపఁబడుచున్నవి. కొన్నింటిలో నోషధులగుణములుకూడ వర్ణింపఁబడుచున్నవి. వీనిలోఁ బ్రాచీనతమ మైనది ధన్వంతరినిఘంటువు. ఇది యమరసింహునికంటెఁ గూడఁ బ్రాచీనతరమైనదని క్షీరస్వామియే చెప్పుచున్నాఁడు. వైద్యనిఘంటువుల కన్నిటికి నిది మూలము.

దీనికిఁ దరువాతిది ఋగ్వినిశ్చయ మనుగ్రంథమును రచించిన మాధవకరుఁడు వ్రాసిన పర్యాయరత్నమాల. ఈగ్రంథకర్త 9 వ శతాబ్దమందుజీవించెనని హిండర్నిజ్జపండితుఁడు చెప్పుచున్నాఁడు. దీనిలో శ్లోకసంఖ్య రెండువందలు.

దీనిని మూలముగాఁ జేసికొని పర్యాయరత్నావళి యను మఱి యొకగ్రంథము పుట్టినది దీనికిగ్రంథకర్త యెవ్వఁడో తెలియదు ఇది యిరువదియొక్కవర్గములుగా విభజింపఁబడియున్నది ఇదిపర్యాయరత్నమాలకంటె మూఁడింతలుపెద్దది.

హేమచంద్రుఁడు వ్రాసిన అభిధానచింతామణికి శేష మైనది నిఘంటుశేషము ఇందులో నోషధిపర్యాయములు చెప్పఁబడుచున్నయవి. దీనిలో నున్న 396 శ్లోకములు వృక్షగుల్మలతాశాకతృణధాన్యకాండము లని యాఱుకాండములుగా విభజింపఁబడినవి.

అభిధానరత్నమాల లేక మద్రసనిఘంటువు- దీనిని మల్లినాథుఁడు కావ్యవ్యాఖ్యానములలోఁ బలుమా ఱుదాహరించెను.

మదనపాలనిఘంటు వని తఱచుగా వ్యవహరింపఁబడు మదనవినోదనిఘంటువు 1374 సం॥లో మదనపాలునిచే రచింపఁబడెను.

కాశ్మీరదేశస్థుఁ డైననరహరి వ్రాసిన రాజనిఘంటువు వైద్యనిఘంటువులలో మిక్కిలి పెద్దది.

1677 సం॥లో శివదత్తుఁ డనువాఁడు వ్రాసినశివకోశము నానార్థపదములతోఁ గూడినది. దానికి శివప్రకాశ యనునొకవ్యాఖ్యానముకూడఁ గలదు

1 చక్రపాణిదత్తుని శబ్దచంద్రిక.

2. వేంకటేశ్వరుని దక్షిణామూర్తినిఘంటువు. ఇది యాఱుల్లాసములది.

3 గుణపాఠముతోఁ గూడినద్రవ్యముక్తావళి. ఇందులో 21 వర్గములు.

4. నీలకంఠమిశ్రుని పర్యాయార్ణవము. ఇది యయిదుతరంగములుగా విభజింపఁబడియున్నది. ఇవి ముఖ్యమైన వైద్యనిఘంటువులు.

## VI. జ్యోతిశ్శాస్త్రనిఘంటువులు.

ఇవియే యీతరగతిలో ముఖ్యమైన గ్రంథములు.

1. ద్వాదశకోశసంగ్రహములోఁ బ్రచురింపఁబడిన హారదత్తుని గణితరత్నమాల.

2. వేదాంగరాయునిపారశీకప్రకాశిక - (Persian-arabic Sanskritic) ఇది 1643 లో రచింపఁబడినది.

3. వ్రజభూషణుని పారశీవినోదము. ఆకాలమందే వ్రాయఁబడినది

4. సాంఖ్యకోశము. 5. నవగ్రహకోశము. 6. రాశికోశము. 7. నక్ష

త్రకోశము. ఇది కలకత్తాకోశసంగ్రహమందు బాగా శాదేశపుశకము 1331 లోఁ బ్రచురింపఁబడినది.

## VII. బౌద్ధకోశములు.

బౌద్ధగ్రంథములను బాగుగాఁ దెలిసికొనుటకు సాధనములైన మఱి కొన్ని నిఘంటువులు గలవు. వానికి లౌకికనిఘంటు సంబంధముకంటెను వైదిక నిఘంటువులతో హెచ్చుసంబంధము గలదు. అవి శ్లోకరూపముగా నుండ లేదు. వీనిలో మిగుల గొప్పది మహావ్యుత్పత్తి యనునది. ఇది 284 అధ్యాయములుగా విభజింపఁబడియున్నది. ఇందలి శబ్దసంఖ్య తొమ్మిది వేలు. ఇందులో బుద్ధుని నామములు బౌద్ధమత పారిభాషికపదములే గాక జంతునామములు, వృక్షపర్యాయములు, వ్యాధినామములు, పర్యాయపదములు, క్రియాపదములు మొదలగునవి యనేకము లున్నవి.

## VIII. పాలీప్రాకృతనిఘంటువులు.

పాలీభాషలో మిక్కిలి ప్రాచీనమైన నిఘంటువు 12 వశతాబ్దము కొసనున్న మొగ్గల్లాన అనువాఁడు వ్రాసిన అభిధానప్పదీపిక. ఇది, యమరకోశము ననుసరించి శ్లోకరూపముగా వ్రాయఁబడినది. దీనికి నమరమునకునుఁ గొన్ని సాధారణలక్షణములు గలవు. అందువలన నమరశ్లోకములు పాలీభాషలోనికిఁ బరివర్తనము చేయఁబడినట్లు కానవచ్చుచున్నది.

ప్రాచీనప్రాకృతనిఘంటువు-పాఇయలచ్ఛి 972 సం॥రములో దనసోదరి యగుసుందరి యనుదాని యుపయోగముకొఱకు వ్రాసితి నని గ్రంథకర్త యగు ధనపాలుఁడే చెప్పుచున్నాఁడు. దీనిశ్లోకసంఖ్య 279 అధ్యాయవిభజనము లేక పోయినను మొదటినుండి కొనవఱకు శ్లోకములకు సంఖ్యకలదు. ఇందులో నాలుగుభాగములు స్పష్టముగాఁ గానవచ్చుచున్నవి. ఎట్లనఁగా:—

(1) 1—19 వఱకుఁ బ్రతిగాథయు నొక్కవిషయమును గుఱించిన శబ్దములనే ప్రతిపాదించుచున్నది.

(2) 20—94 వఱకు నేకార్థమును దెలియఁజేయు శబ్దము లర్ధశ్లోకములతోఁ జెప్పఁబడినవి.

(3) 95—202 వఱకు శబ్దము లొక్కపాదముచేతనే చెప్పఁబడుచున్నవి.

(4) 203—275 పర్యాయపదములచేఁగాని, అర్ధశ్లోకములచేఁ గాని యొక్కొకశబ్దము వివరింపఁబడుచున్నది.

హేమచంద్రుఁడు తన దేశినామమాలలో పాఇయలచ్ఛి నుపయోగ పఱిచికొనెను. తత్సమతద్భవశబ్దములకంటె వేరయిన ప్రాకృతదేశ్యశబ్దములను మాత్రమే ప్రతిపాదించుచున్నయది. అయిన నచ్చటచ్చటఁ దత్సమతద్భవశబ్దములు కూడఁ గానవచ్చుచున్నయవి. ఇది యెనిమిది యధ్యాయములుగా విభజింపఁబడినది. ప్రత్యధ్యాయమునకు వర్గ మని పేరు. ఇందలిశబ్దము లకారాదిక్రమముగాను, అక్షరక్రమముగాను సమర్పఁబడినవి ఇందు నానార్థశబ్దములు కూడఁ గలవు. గ్రంథకర్తయే దీని కొక వ్యాఖ్యానమును వ్రాసెను. **1913—1925** సంవత్సరములలో మాళవదేశమందున్న రాట్లాంలో విజయరాజేంద్రసూరి కూర్చిన ప్రాకృతసంస్కృతనిఘంటు వగు అభిధానరాజేంద్రకోశము జైనమతమును జైనవాఙ్మయమును బోధించు నొకపెద్దగ్రంథము. ఇది యేడు పెద్దసంపుటములుగా నున్నది. పదివేలపుటలు గలది.

ఇటీవలఁ గొంతకాలముక్రిందట నితరభాషాపదములను సంస్కృతభాషచేఁ గాని సంస్కృతపదముల నితరభాషాపదములచేఁ గాని వివరించు నిఘంటువులు కొన్ని పుట్టినవి. ఇట్టివానిలో మిక్కిలి ప్రసిద్ధమైనది పారశీకప్రకాశిక- దీని నక్బరుచక్రవర్తి కాలములో కృష్ణదాసుఁ డనువాఁడు వ్రాసెను. పారశీవినోదము మఱియొక పారశీకప్రకాశము లోఁగడఁ జెప్పఁబడినవి. రాజవ్యవహారకోశమనుమహారాష్ట్రపారశీకసంస్కృతనిఘంటువు శివాజీకొఱకు వ్రాయఁబడినది. ఇదియొక విచిత్రమైన గ్రంథము. క్షేమేంద్రుఁడు రచియించిన లోకప్రకాశము నిఘంటువునకు నర్థశాస్త్రమునకు మధ్యగానున్నది. ఇందులోఁ గూడఁ గొంతవఱకు పారశీకపదము లున్నవి. దానిలో నొకకొంతభాగమే నిఘంటు వనఁదగియున్నది.

11 వ శతాబ్దములోనున్న వ్యాసదాసాపరనామధేయుఁ డైనక్షేమేంద్రుఁడు దీనిని వ్రాసె నని వాడుక కలదు. గ్రంథమును బట్టి విచారింపఁగా నది 17 వ శతాబ్దముకంటె ముందు వ్రాయఁబడినని తోఁపదు. ఏల యనఁగా:— అందులో ననేకమహమ్మదీయులపేళ్లును, ముఖ్యముగా 1628 సం. మొదలుకొని 1658 వఱకు రాజ్యమేలిన షాజహాను చక్రవర్తి పేరును గానవచ్చుచున్నది.

---

గీ. మేడెపల్ల్యన్వవాయుఁడ మీనరూపధరపదాంబుజభక్తినిస్తంద్రమతిని
ఇలఁగలట్టినిఘంటువు లెల్లఁ జూచి, వాని చరితంబువ్రాసితిఁ బాలకాళిఁ
నాదరముతోడఁ జదువంగననుసయింతు.

---

## కాకినాడ—ఆంధ్రసాహిత్యపరిషత్తులో వెలకుదొరకు గ్రంథములు.

| | | | | |
|---|---|---|---|---|
| 1 | విప్రనారాయణచరిత్రము—చదలువాడ మల్లయ్యకవి | రు | 0 | 8 |
| 2 | కవిజనాశ్రయము—వేములవాడ భీమకవి ... | ... | 0 | 10 |
| 3 | చంపూరామాయణము—బుగ్వేదికవి వేంకటాచలపతికవి | ... | 1 | 0 |
| 4 | నీతిసీసపద్యశతకము—తాళ్ళపాక పెదతిరుమలాచార్యుఁడు ... | ... | 0 | 2 |
| 5 | జ్యోతిశ్శాస్త్రసారము—శ్రీమాన్ కపిస్థలం కృష్ణమాచార్యులుగారు | ... | 0 | 8 |
| 6 | జ్ఞానప్రసూనాంబికాశతకము—శిష్టుసర్వశాస్త్రికవి ... | ... | 0 | 2 |
| 7 | సర్వేశ్వరశతకము—యథావాక్కుల అన్నమయ్యగారు ... | ... | 0 | 2 |
| 8 | యుద్ధమల్లుని బెజవాడ శిలాశాసనము—జ. రామయ్యపంతులుగారు | ... | 0 | 8 |
| 9 | కావ్యాలంకారచూడామణి—విన్నకోట పెద్దయకవి ... | ... | 0 | 8 |
| 10 | చంద్రభానుచరిత్రము—తరిగొప్పుల మల్లనకవి ... | ... | 1 | 0 |
| 11 | అకారాద్యముద్రిత గ్రంథసూచిక ... | ... | 0 | 8 |
| 12 | ప్రాకృతభాషోత్పత్తి—శ్రీమాన్ మేడేపల్లి వేంకటరమణాచార్యులుగారు | ... | 0 | 12 |
| 13 | శివతత్త్వసారము—మల్లికార్జున పండితారాధ్యులు ... | ... | 0 | 12 |
| 14 | Defencc of Literary Telugu జయంతి రామయ్యపంతులుగారు | ... | 0 | 8 |
| 15 | శివరాత్రిమాహాత్మ్యము—శ్రీనాథమహాకవి ... | ... | 0 | 12 |
| 16 | ఆర్యభాషావిభాగము—శ్రీమాన్ మేడేపల్లి వేంకటరమణాచార్యులుగారు | ... | 0 | 8 |
| 17 | Dravidi n Lexicography జయంతి రామయ్యపంతులుగారు | ... | 0 | 4 |
| 18 | హరిస్వర్గములు—కొత్తపల్లి సూర్యరావుగారు ... | ... | 0 | 8 |
| 19 | నారసింహపురాణము—ఉత్తరభాగము—హరిభట్టు ... | ... | 1 | 0 |
| 20 | మన్నారుదాస విలాసనాటకము—రంగాజమ్మ ... | ... | 0 | 8 |
| 21 | జైమినిభారతము—వచనము—వేంకటకృష్ణప్పనాయఁకుఁడు | ... | 0 | 12 |
| 22 | కాళిందీకన్యాపరిణయము (రెండుభాగములు) అహోబలపతి | ... | 1 | 4 |
| 23 | రెడ్డినాఁటి రెండుశాసనములు ... | ... | 0 | 4 |
| 24 | ఆంధ్రధాతుమాల—చిన్నయసూరి ... | ... | 0 | 12 |
| 25 | శాసనపద్యమంజరి ... | ... | 0 | 12 |
| 26 | శతకసముచ్చయము (1 2 భాగములు) ... | ... | 1 | 6 |
| 27 | పరిషత్పుస్తకభాండాగారము (ద్వితీయభాగము) ... | ... | 0 | 8 |
| 28 | సూత్రాంధ్రవ్యాకరణములు—చిన్నయ్యసూరి ... | ... | 0 | 8 |
| 29 | రసాభరణము—అనంతకవి. ... | ... | 0 | 8 |
| 30 | చాటుధారాచమత్కారసారః— (సంస్కృతము) ... | ... | 0 | 8 |
| 31 | ఉత్తరగోగ్రహణచరిత్రము—జయంతి రామయ్యపంతులుగారు | ... | 1 | 0 |
| 32 | షోడశకుమారచరిత్రము—వెన్నెలకంటి అన్నయ ... | ... | 0 | 8 |
| 33 | అమరుకము—సాంధ్రము—జయంతి. రామయ్యపంతులుగారు | ... | 1 | 0 |
| 34 | సాంబోపాఖ్యానము—రామరాజురంగప్పరాజు ... | ... | 1 | 0 |
| 35 | హంససందేశము—కల్లూరి వేంకటరామశాస్త్రిగారు ... | ... | 0 | 2 |
| 36 | సింహాసనద్వాత్రింశిక—ద్వితీయభాగము—గోపరాజకవి ... | ... | 0 | 12 |
| 37 | రాయవాచకము ... | ... | 0 | 8 |
| 38 | ఆంధ్రశబ్దచింతామణి—బాలసరస్వతికృతాంధ్రటీకోపేతము | ... | 0 | 8 |

Printed by N. Achutaramiah at the Cocanada Printing works, Cocan  a